వసంతకుమారి

కృతిస్వామి

మదరాసు రాష్ట్ర ప్రధానామాత్యులు

ఆంధ్రకేసరి

శ్రీ శ్రీ శ్రీ టంగుటూరి ప్రకాశము పంతులుగారు

గ్రంధకర్త

కవిశేఖర

జి. జోసపు

ANDHRA UNIVERSITY

From

C. R. REDDY, Kt.,
Vice-Chancellor.

Collector's Office Road,
MAHARANIPETA P. O.
District- Vizag

D/ 11-5.1946.

PREFACE.

" Mr. Joseph Kavi is a name to be reckoned with in contemporary Telugu Literature. One of his poems " The Message of Tears " written in exposition of the condition of the untouchables in Hindu Society ranks high both for its power of expression as well as thought and feeling. The present book " Vasanta Kumari " is another of his fine contributions and it deserves wide audience and patronage.

I commend the generosity of Sri Kalluri Umamaheswara Rao Garu, Zamindar, who has borne the cost of the publication of this book and in that way helped a poet, who is as poor as he is deserving."

(Sd.) C. R. REDDY.

ఉపోద్ఘాతము

"Poetry carries truth alive into the heart by passion."

—Wordsworth.

సీ॥ జ్ఞానంబునకు మూలసారమహాత్మ్య కా
వ్యకవిత్వమని – వర్డ్స్‌వర్తు నుడివె!
సత్యంబునకు సౌఖ్యసంగంబు చేకూర్పఁ
జాలినకళయంచు – జాన్సననియె!
అతులసంగీత రసాత్మకంబైన భా
వాలాపమనుచుఁ గార్లైలు తెలిపె!
ప్రతిభా విలాసంబు వాక్యదేహంబుఁ దా
ల్చిన రూపమనుచు – షెల్లీ వచించె

తే॥ హడ్సనాదిగ నెందఱో యాంగ్లకవులు
పద్యకవితకుఁగల గౌరవప్రశస్తి
యట్టిదిట్టి దనంగరాదని సహస్ర
ముఖముల నుతింప వినమొకో! పూర్వమందు.

"రాణాప్రతాపసింహ చరిత్ర"

సత్కృతులు జాతినీతి మతిదేశోద్ధారకములు. అవి మానవుల నన్నివిధముల నలరించి యాత్మవికాసము పెంపొందించి యుద్ధరించును. అందుపద్య కావ్యములు భాషామహాదేవికుదార వజ్రసంఘటిత హాటకభూషణములు, కృతికర్తల నాదరించి గౌరవించి బహుగతుల బహుకృతులు గావించి పూర్వక్షితిపతులు భాషాపోషణమును కవికులపోషణమును గావించి ధన్యత గాంచుచుండిరి.

ప్రస్తుతగ్రంథము "వసంతకుమారి" ఏతద్గ్రంథకర్త చంద్రహాస, పర్కట్టమంచి, కన్నీటికబురు – భక్తవిజయము – భారవి – హైదరాబాదు నవాబు చరిత్రలో – నగుపద్యకావ్యములు రచించి యాంధ్రదేశమున నపారయశము

నార్జించిన శ్రీ శ్రీ జి. జోసెపుకవి. 1945 డిశంబరు నెలలో హేలాపురమున జరిగిన ద్వితీయవార్షికోత్సవ సభలకు శ్రీరాయలసీమ కళాపరిషత్తు జోసపుకవి నాహ్వానించి సాలువు లొసంగి, సన్మానపత్రము నర్పించి "కవిశేఖర" బిరుదంబుఁబ్రసాదించి కృతకృత్యత గాంచెను. ఆంగ్లాంధ్ర భాషా నిష్ణాతలు, విమర్శకాగ్రేసరులు శ్రీ శ్రీ డాక్టరు కట్టమంచి. రామలింగారెడ్డి ఎం. ఏ. (కాంటబ్) గారీ కవిరచించిన ,,కన్నీటికబురు'' నకు విపులమైన యుపోద్ఘాతము వ్రాసి యభినందించినారనిన నామాటఁదలపెట్టనేల!

ఈ ,,వసంతకుమారి'' కావ్యమునంపి జోసపుకవి సత్తముఁడు పీఠిక వ్రాయుఁడని కోరుట యవ్యాజభక్త విశ్వాసములతో నన్ను గారవించుటకే కాని, యాయన గ్రంథమున కెక్కుడుగ వన్నెఁజేకూర్పఁగలనను తలంపుతోఁ గాదని నేను భావింతును. దూరపుమండలము నందలి కవిశేఖరుని గ్రంథమునకుపోద్ఘాతము వ్రాయు నవకాశము లభించుటకై నే నానందించుచున్నాను.

గ్రంథమందలి కథావస్తువు మిక్కిలి పరిమితము. ఒకానొకకుగ్రామమునఁ గడకులమున "శంభుఁడు" జననమందెను. వినయ, విధేయతలు దయాదాక్షిణ్యములు గలఁవాడు. పరుల బాధలుచూచి యోర్వనేరని మృదుస్వభావము సంసారస్థితిగతులు సంపన్నములు గావు. లేవయసుననే పెండ్లి చేసికొనెను. ,,నిమ్మి'' నెమ్మిగలకొమ్మ, గుణవతి, దయావతి, అనుకూలవతి ప్రజావతియునయ్యెను. అచిరకాలమున శంభునకుఁ గంచంత కాపురము పెరిగెను. స్వకులజుల సాంఘిక శోచ్య దుస్థితికై వగచి వగచి వాని చిత్తము నొచ్చి పచ్చిపుండై కడకతఁడుకులోద్ధరణోద్యమము సాగింప నిశ్చయించి స్వగ్రామము వీడి పోవనిర్ణయించుకొనెను. భార్యకీ కడంక ముఖాముఖిఁ దెలుపనోడి కమ్మలిఖించి నిదురించుచుండిన నిమ్మికొంగునఁగట్టెను. శ్రీగాంధి మహర్షిని స్తుతించు తావునఁ గల పద్యములన్నియు రత్నము లనవలెను. ఇల దిని బిడ్డలను వేశ్మమును విడిచి పోనున్నపు డతని మనః పరివేదనము చక్కఁగా వర్ణింపఁబడినది. కడకెటులో యెదఁ గుదురు పఱచుకొని కులోచితపూజా విధానము లాచరించి పయనించెను. ఈభాగము పఠించిరయో యానందింపఁదగును.

మగడూరు వదలి వెళ్లుటకై దురపిల్ల నిమ్మి గుంపెడు పిల్లల వెంట దీసికొని దేశాంతరమునకై బయలుదేరెను. మార్గమున నరణ్యమధ్యమున నడ్డ గొండలవంటి పిడియేన్గులపిండెదురై పైఁబడవచ్చెను. వానిధాటికి గుండెలు వ్రీలి వారందరు చెట్టునకు గుట్టకు నొకరయి చెదరిపోయిరి. కొంతదూరమున వసంతకుమారియుఁ దిమ్మఁడను నామె తమ్ముఁడును. కలిసి కొనిరి. నిమ్మియు ముప్వురు బుడుతలొకదెస నేగిరి. నాఁటి మధ్యందిన మార్తాండుని మహితా తపోద్ధతికోర్వలేక తిమ్మఁడు సొమ్మసిల్లెను. అతని నొక చెట్టుకడ విడిచి వసంతకుమారి నీరమునకై వెడలి పోయెను.

ఆమె దూరమున నొక కొలకున నాకుదొన్నెతో నీరముకొని వచ్చుచు చేరువ నొక మనోహరమగు కోనయు, నందొక వృద్ధతాపస పుంగవుని చూచెను. ఈమె నిస్సహాయ స్థితిగ్రహించి యాముని యనేక సంస్కార సరణులను నస్పృశ్యులసిలుగులు దొలగింప నాబాలిక యాచరింపఁ దగిన కర్తవ్యములను బోధించెను. వసంతకుమారి కలక దేరిన మనసుతో నతని యనుమతిఁగొని తమ్ముని యెడకు వచ్చెను. కాని దాహవేదన కోర్వలేక తిమ్మఁ డమ్మహావనముదాటి రాజపురాధీశ్వరుడగు రామకృష్ణ మహారాజు గారి రాజధాని చేరుకొనెను.

అచట నాఁటికి బ్రుక్కి నిమ్మియుఁ దక్కిన పిల్లలు పడిన బాధల వర్ణింప బ్రహ్మకైన శక్యమ్ముగాదు. బిచ్చమునకు వెళ్ళివచ్చుటకుఁ గూడ నామెకు శక్తిలేకుండెను. ఒక సంపన్నుఁడగు రైతామెను దనయింట పశువులఁ గాయ నియోగించెను. అతఁడు జాలిగుండె గలవాఁడు. అతని యంగన యపారకోపస్వభావ. ఏపనియందైన క్షణమాలస్యమైన నక్కొమ్మ దండమ్ము నిమ్మి నెమ్మేనిపైఁ దాండవమ్ము సల్పును. కోడికూతతో మేల్కొని మధ్యరాత్రము వఱకొకచోఁ గాలూని కూర్చుండనోచక దడయెత్తు గుండెలతో వడకెత్తు చేతులతో తూగాడు దేహయష్టితో నిమ్మి గృహకార్యమ్ముల సలుపుచున్నను నామెకుఁ దృప్తిగలుగదు. గడియ కొక రక్తబిందువు తగ్గుచుండ బడుగుశరీరము నీడ్చుకొనుచు నొకనాఁడు నిమ్మి గొడ్లఁ దోలుకొని వనమున నేటిదరిఁజేరి యొక పొలమున వానిని నిలిపి యొక చెట్టునీడఁ బిల్లల ముందిడుకొని కూర్చుండెను. నెమరులు వేయు

-చుండిన పసులు కొంత వడికిఁ గదలినది దాటిపోయెను. అంతఁ గొంతవడి కంతరిక్షమ్మున జేటయంత మబ్బు క్రమ్మి యంతంత కతిశయించి భువన ప్రళయముగ వర్షింపసాగెను. ఆ వర్షపాతమ్మునకు పశుపక్షి వృక్ష సంతానములుచెడి క్షితిపైఁ గుప్పలైపడెను. వనమంతయు నేకార్ణవమయ్యెను. నిమ్మిపశువు లెందరిగినవోయని చూచెను. తోడనే భయంకరముగ గర్జించుచు దనపై దూకురైతు రాణి మనఃఫలకమునఁ దోచెను. దడ మెండుకొను గుండెలకుఁ గరపుండరీకము నడ్డి- తీవియలతో పిల్లలనొక వృక్షమూలమున గట్టియామడఁయడుగగా నాపదఁతి వడివడి బయగిడెను. పసువులఁ జేర్చుకొని మఱలించినది యావలిగట్టునకుః దెచ్చెను ఇంతలోఁ బైనీరువచ్చినది పొంగి పొరలి పాఱుచుండుటఁ గాంచి దాటరాఁజాలకయందే నిలిచెను.

నీటివెంటఁ దేలివచ్చి దండుగట్టి దూకెడు మండూకకాకోదరముల చూచిభయమొంది పిల్లలు పెనఁగులాడి తీవియలు త్రెంచుకొనిరి. అమ్మా! యని బిట్టుకేకలు గొట్టుచు బిల్లలు మువ్వురు తల్లిఁ జేరునత్కంఠతో నొక్క-మొత్తమ్ముగాఁ బ్రవాహమ్మున దిగిరి. అగాధ జలప్రవాహమ్మున మునింగి జలసమాధినందిరి!

గొంతు పగులునట్టు లెలుఁగెత్తి యేడ్చుచు నిమ్మిబుద్ధి విభ్రమము నొంది మూర్ఛిల్లెను. ఈ నడుమఁ బశువులు దాట్లిడుచుఁ బరువెత్తి పోయెను ఇప్పట్టునఁ గరుణము మహోన్నత స్థాయికెక్కినది. సాయంతమైన పిదప వర్షము తగ్గెను. ఎఱుదీసెను. నిమ్మిరిక్తహస్తయై చిమ్మచీఁకటిలో నిల్లు చేరెను.

పశువులఁ దోలుకొని రాలేదని రైతురాణి రుద్రాణివలెరేగి నిమ్మని నిశాతకశాఘాతమ్ముల పాలుచేసెను. మేనుచిల్లులు వడిరక్తము జడివట్టి కురియనిమ్మి సొమ్మసిల్లి పడెను.

అస్పృశ్యతా నివారణమునకై వసంతకుమారి గ్రామైకరాత్రముగా దిరుగుచు నుపన్యాసము లొసంగు చుండెను. ఈ ఘట్టమంతయు రససమాకీర్ణము ఆయుపన్యాస భాగములను దేవదూతలు సైతమవధానముతో నాలకింపఁదగినవి. ఉప్పొంగివచ్చు హృదయావేగముతో నామె విసువుదోఁచి

మ. „వలదింకన్ బదికోట్లజన్మములకీ పాపిష్ఠమౌ భారత స్థలిఁబుట్టొందఁగ" నంచువగచు భాగములఁ జదివిన నెంతటి పాషాణ హృదయమైనఁ గఱఁగినీరు గాకపోదు.

కొన్నాళ్ళకు రైతురాణి చేసినయొక కల్పితదోషారోపణమున నిమ్మని రాజభటులు గొనిపోయి చెఱనుంచిరి. దుండగీండ్రగు కొందఱి తరకులజాలు చేసిన కుట్రవలన వసంతకుమారికిఁ గూడ నట్టిదుస్థితియె పట్టెను.

అపరాధపరిశీలనమున కేర్పాటు చేయఁబడిన దినమునఁ దల్లిబిడ్డల న్యాయాధిపతి యెదుర నిలిచిరి. అచ్చట న్యాయాధికారి వారి నెగాదిగఁ జూచెను. అతని కనుదమ్ములు చెమరించెను. కలముఁ బట్టుకొనఁ జాలక పోయెను. తొలుత నిమ్మయుఁ బదపడి వసంతకుమారియు హృదయ దారకమైన వారి విషాదగాథల వివరించి విన్నవించుకొని „నిర్దోషుల"మని నివేదించుకొనిరి. వెంటనే న్యాయాధిపతి పీఠమునుండి డిగ్గి వారిముంగల నేలవ్రాలి నమస్కరించి చేతులు జోడించుకొని నిలిచెను. విద్యావిశేషము కతమున రాజపురమండలేంద్రుని మన్ననవడసిన యీ న్యాయాధికారి వనమధ్యమున వసంతకుమారికిఁ దెలియకుండ వెడలివచ్చిన తిమ్మడే! అనుఁగుదల్లియు నక్కయు నిర్దోషులని తీర్పుచేసి తిమ్మఁడు తన యున్నతోద్యోగమునకు స్వస్తిచెప్పెను. అందఱుఁగలిసి స్వకులోద్ధరణ మహోద్యమము సాధింప వెడలిపోయిరి.

కథావస్తువుఁ గారణమాత్రముగాఁ గొని యేండ్ల కొలఁదిని హృదయమునఁబొంగి పొరలి యొకతట్టుకొనివచ్చు వేదనను గవి యిట్లు ప్రసరించెనన సాగినది కావ్యము. గ్రంథముఁ బఠింప నారంభించి నంతనే!

సీ. „అస్పృశ్యతావ్యత్యవాస్యంబునను జిక్కు స్వజనుల యాతనల్ సైపఁజాల!
అంతకు మూలమౌనగ్ర వర్ణులు దయాపరులు! వారలఁ దప్పువట్టఁజాల!
ఎన్నికల్పములకే నీ విషాద సమస్య తృప్తిమైఁ దీఱునంచెంచఁజాల!
నలువదికోట్లు జనమ్ముఁగాదని పాలకులు నుద్ధరింత్రని తలఁపఁజాల!"

గీ. యనుచు, హృదయమ్ము పచ్చిపుండై వగర్చి
చేయి చెక్కిట నిడి, కురిచీని వ్రాలు

సుకవిశేఖర బిరుదుండు జోసెఫుకవి
చంద్ర విగ్రహ మెదుర సాక్షాత్కరించు!

పలుకులతోఁగాక, హృదయముతో పలుకు కవిత్వమిట్లుండును. ఇది యతిశయోక్తి గాదు. కవి నలరింపనెంచి చూపిన యుక్తి గాదు. దానితోఁ బ్రసక్తి లేదు. ఇది సహజోక్తి, సత్యోక్తి. ఇది వీరకరుణములు చెఱిసగముగఁ బంచుకొనిన చిఱు కావ్యము. విరిసిన విరజాజి పూవరుసలవలె నిందలి పద్యప్రసూనములు కరము బరిమళించు చున్నవి. రత్నములవంటి పద్యరాజితో నొప్పారి యిది రత్నాకరమనఁదగియున్నది. వీరకరుణములఁ జిత్రించుట యందీతని దంట వేసిన చేయి. ఎంతటి యావేశముతో నుబ్బూఁతలూగు ఘట్టములనైన నితఁడు తనసౌమ్యతకుఁ గొంత పట్టునీయడు?

మ॥ అవమాన ప్రదమంటు దోసమును మాయందుంచి కోపాగ్నిచే
తవెలిఁ బెట్టి దురంత కష్టముల నొందఁ జేయఁగా బూని నా
రెవరో! వారలె మమ్ముఁ బ్రోవవలె! నంతేకాని దిక్కెవ్వరీ
యవనిన్ మమ్మునుఁ జక్కఁ జూచి సమభాగ్యంబిచ్చి రక్షింపఁగన్?

ఇదియుదాహరణము; ఏకులము భావిశ్రేయ స్సౌభాగ్యము లాకులము వారి సత్యవర్తనము నిరంతరకృషిపై నాధారపడియుండుననియాయననిశ్చయము.

మ॥ ఎవరోవచ్చి సమస్తమున్ సలుపరంచేలా విచారం "బని
వసంతకుమారిలోఁ బ్రవేశించి వగచెను తమవారి తప్పుల
ను గప్పిపుచ్చఁడు ఒరుల గుణముల మఱుగు పఱుపఁడు
ఇతరులయెడ నొచ్చిన నోరనొక పొచ్చెపుమాట నేనుచ్చరింపనిచ్చగింపక.

('Sandle wood even when buring emits perfume')
అనునుడి నన్వర్థమొనర్చినాఁడు.

బంచములనియు, మాలలనియు వెలివారనియునంటరాని వారనియు, జెప్పరాని వారనియు, దూరముంచిన కాలములు గడచిపోయి కరుణాసాంద్రుని కృపాయుగ మేతెంచినది.

The great work avatar is to manifest Derinə grade on earth.

జగమంతట దివ్యవికాసము నించుటయే యవతారపురుషుని ప్రధాన కర్తవ్యమని నిరూపించు గాంధియుగమున మనమిపుడిపుడు మంచిమాటలాడ దొడంగుచున్నాము.

గీ॥ కత్తిచేనైన వ్రణము వేగముగ మాను?
నటుల వాగ్రూపక వ్రణంబణఁగ దెపుడు!
గాయమొకవేళ మానును! గాని దాని
మచ్చమాత్ర మెప్పటికైన మాయఁబోదు!

“తినుట నాకలిచను! వంటఁగనుటఁగాద”ను నదియమోఘవాక్యము వండిన సంభారములఁ దినినపు డాకలి తీరునుగాని పాక పదార్థముల దూరమునుండి పాఱఁజూచిన దీఱఁబోమిసత్యమకదా! అట్లే సాంఘికముగఁగొంత యుత్సాహాభివృద్ధులు చేకూరిన వారికి నెమ్మది గలుగును గాని చప్పిడిమాట అ[illegible] శూన్యహస్తములతో, దృప్తిగలుగదు, పరిమిత పరిమాణముగల యప్పు డగ్ని నార్పుట సులభము గాని యది చెలరేగి మహాగ్ని యైనపుడు మహానదులైనమట్టుపెట్టఁ జాలవను షేక్స్పియరు మహాశయునిసూక్తిసత్యము, తెగు వరకు దంతిబిగింపరాదని పెద్దలనుచుందురు. ఉన్నవిషయములు యథా తథములుగా లిఖించిన జోసపుకవి సత్యప్రీతియు ధైర్యమును బ్రశంసాపాత్రములు,

ఈకవి రసస్వరూప స్వభావములఁ జక్కఁగనెఱిఁగిన ప్రౌఢ. అపురూపములగు నా నుడు లెన్నియో వాడఁబడినవి.

నిండుకీరితి పండు వెన్నెలలుగాయ,
లేనగవునిగ్గు మొల్లమల్లియలు చల్ల
కానఁబడనట్టి మగనికై కాకితోడఁగబురయమ్మనఁ గన్నీటి కబురనంపె
ఏ యడవులఁ బట్టెనో యాత్మనాథుండు,
తలనీడ తొలఁగిపోయె,
అన్నము పున్నెమెంచుఁగ,
చింతయే! ధాత! మావ్రాత! పెద్దరోత!
కొంగ వాల్గత్తికిఁ గొలుపుచేసి,

ఇట్టి ప్రయోగము లెన్నియైనఁ గలవు. ధారా ప్రవాహ వేగమున నెందేని సందుకొనుటగాక కొందరు కవులు, కావలెననియే తమగ్రంథములలో నన్యదేశీయముల వాడుచుండుట పొడగట్టుచున్నది. కాలమును బట్టియొకల నభిప్రాయాంగీకారాదులంత యవసరముకాదు, కాని మనభాష సర్వ సమృద్ధమై శబ్దప్రపంచము విశ్వవిశాలమై యలరారుచున్నది అట్లు స్వత స్సమృద్ధముగా నపుడన్యదేశీయశబ్ద పరిగ్రహణ మనవశ్యాచరణీయమేయగును నాయెఱిఁగి నంతవరకు మనజోసకవి యిక్కట్టు పట్టలేదు. ఒండు రెండు చోటుల నటి విదేశీయ శబ్దములు కనఁబడఁగా వానినిఁ దొలంగింపుమని చెప్పితిని కాని యంతకన్న నీసుకవిశేఖరుని సత్కావ్యమున నాయొనరించిన సంస్కార మావంతయు లేదు.

సర్వతోముఖ వికాసముతో ప్రపంచము ముందునకుఁ గదలి పోవుచున్న ప్రస్తుత కాలమున నిట్టి సాంఘిక కావ్యములు ముఖ్యావసరములు. ఇట్టి కావ్యము నభిలషించి జోసపుకవి నర్థించి ప్రోత్సహించి యండనుంచుకొని ప్రేమించి గారవించు వదాన్య ప్రభుశేఖరులు గుండేపుడి పురవరాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ కొల్లూరి ఉమామహేశ్వరరావు దొరగారి యుదారప్రేమ మయ మృదు హృదయమును బదివేల విధంబుల నభినందించుచున్నాను.

జ్ఞాన సంపన్నులగు నిట్టిప్రభువులు నిశ్చయముగ భూలోక పారిజాత ములనవలయును. ఆయురారోగ్య భోగభాగ్యాధికము లొసంగి పరమేశ్వరుఁ డీపరమవదాన్య ప్రభుశేఖరుని వీరి వెంట శ్రీ జోసపు కవిశేఖరుని గాపాడుఁ గాతయని ప్రార్థించుచున్నాను,

కవిసార్వభౌమ, మహాకవి, మార్తాండ, వీరప్రభంజ పరమేశ్వర Etc.

ప్రొద్దుటూరు,
1—3—46

డి. రాజశేఖర శతావధాని.

కృతిస్వామి

ఆంధ్రకేసరి

శ్రీ టంగుటూరి ప్రకాశము పంతులుగారు

కృత్యవతరణిక.

శ్రీలలనామణీ ప్రకటసేవనశోభిత పుష్పడోలికా
మాలలఁ దాండవించి, పరమప్రభసృష్టిని నేలు దైవమూ
ర్త్యాలనియోగి బ్రాహ్మకుల వీరుఁడు దారుఁడు మా మహేశభూ
పాలున నంతకీర్తి విభవంబులతో నభిషిక్తుఁ జేయుతన్.

గుణరత్నాకరుఁ డాప్త బాంధవుఁడునై క్రొంగ్రొత్త తేజఃప్రభం
జనపుం దేరులగొల్చ్యఁ దీటి విజయస్తంభాల నెత్తించి దాం
తి నిశాసించి ప్రశాంత చారితముతో నిస్తంద్ర త్యాగంబు గు
ప్పిన శ్రీవేంకటరాణ్ణృపాలు కరుణావేశంబు సామాన్యమే?

ఘనచాణక్య యుగంధర ప్రభృతులన్ గాలించి యోడింపగా
ననువౌ పేశల పాండితీప్రకట రాజ్యజ్ఞాన సూత్రాంశ శో
ధనఁ గావించి యఖండపండితుఁడునై ధర్మార్థతత్త్వంపు వ్యా
ఖ్యను సృష్టించె ప్రశాంతబుద్ధి బలబ్రహ్మాండం బురూపించుచున్

కారణజన్ముఁడై సుకవికాంక్షలగాధకు మేల్మిపచ్చి బం
గారవు నీటిపోత నయగారవురంగుల సొంపులద్ది, క
న్నీరు వెలార్చు పేదలకు నిశ్చలచిత్త వచోమరంద సం
భారబహూకృతి ప్రకటభాగ్యమొసంగు దయాసముద్రుఁడై.

వేంకటరాయచూడమ ప్రవీణుల పూర్వతపస్సు భోగము
ద్రాంకవిభూతిపావన లతాంత రజోవిసరప్రశస్తపుం
బాంకము పక్వమయ్యె సన; పూత చరిత్రుఁడు రామకృష్ణని
శ్శంకుఁడు మామహేశగుణసాంద్రులు బుట్టిరి లోకపూజ్యులై.

ఆరయఁగష్ట జీవులకునార్త శరణ్యతమేల్మిపచ్చి బం
గారపు జిల్గుపుప్పొడుల గందపు గొండలగాఁగలిచ్చి పొం
గారు దయాసముద్రమున యందుసుఖించుచు మేల్వసంతకుం
గోరినపాత్రపనీయుఁడయి కుల్కు నుమాప్రభు నెన్నశక్యమే?

కరుణాసాంద్రుఁడు కర్మవీరుఁడు జగత్కల్యాణ లోలుండు దు
ర్భరదారిద్ర్య దవాగ్నితప్తులకు నవ్యాజాను రాగప్రభా
సరసాంతఃకరణాబ్జ గంధముల నశ్రాంతంబు నర్పించి సం
బరముం బ్రోచెడి ధర్మమూర్తియును నై భాసిల్లు ప్రఖ్యాతిగన్.

ఎవ్వాని ధర్మజయేందిర వాల్ప్యాపు
దారిద్ర్యజనుల ముత్యాల సరము
ఎవ్వాని కరుణా రసేప్సిత పీయూష
మసదల క్షుద్బాధలార్పు సోన
ఎవ్వాని దాతృత్వ మేకైక దీక్షలు
పేదల మొగసాల వేల్పు తరువు
ఎవ్వాని త్యాగంపు టేపారుగుణ లతల్
శరణాగతాళి వజ్రాలమేడ.

అతడునిస్సీమ దాన కళానురాగ
పూరిత నితాంత భక్తిప్రపూత చరితుఁ
డార్యసన్నుతుఁడార్త జనాభిమాని
యతులహృదయుం డుమామహేశాగ్రవిభుడు.

వెలివాడఁ దపియించు నిమ్నజుల దుర్వృత్తుల్ విచారించుఁ
వలపుఁ విద్యలు బుద్ధులుం గఱపఁ గంభంబెట్టు పట్టంబులో

షల స్థాపించిన ధర్మశాలలకు సద్భావంబుతో వేయి రూ
కల ధర్మంబుఁ బరాకు లేకయొసఁగెఁ గారుణ్యబుద్ధిప్రభ.

చల్లనిచూపుజుంజురుల చంద్రునివెన్నెల నిగ్గుమల్లె పూ
జల్లుల తిన్నెపైఁగులుకు జప్పరముల్ సవరించి, చీకులన్
దల్లడమొందు పేదల యథావిధిఁ దృప్తులగానొనర్చి సాం
పిల్లగ దీవనంబులిడు ప్రేముడి నిక్కువు జాలిపెంపునన్.

దుగ్ధాన్నదానంబుతో పాటు ఛాత్రుల
కు ధనంబు మున్గొంగు గురిసినాడు
చెదలువా తెలఁజిక్కి జీర్ణించు కబ్బాల
సిరికి సింగారంబు జేసినాడు
తన పేరు లోకంబు వినఁగూడదను నిష్ఠఁ
గవిపోషణకు గజ్జెఁ గట్టినాడు
సరసత్వమునుదూచి జాతిభేదముమాని
సత్కృతుల్ గొన జేయిఁజాచినాడు.

మాట చుఱుకత్తి హృదయంబు మావిపండు,
చూపు పుట్టుక తేనె జుంజురుల జల్లు,
నడక వినయాది భాగ్యవిన్యాసగరిమ,
గలిఁగి శ్రీయుమాప్రభు వృద్ధిఁగణుతికెక్కె.

సాయమొకింతగాంచని వసంత కుమారిని గొండొకంట, నే
నాయుతెదీతుఁ దత్ప్రభుమహాధిక సంస్థను సాముయేలుతో,
శ్రీయుత రామలింగకవి శ్రేష్ఠుని నానతి నిర్భయానఁ బా
రాయణ జేసి భక్తిమెయిఁ బ్రార్థన జేసితి కావ్యకన్యతో

ఇచ్చిననీయకున్ననొకచే! గుణచంద్రిమ శ్రీయుమాప్రభూ
మెచ్చిననీదివాణమున మేటరిమోదముబిచ్చలించి నా
బిచ్చపుగైత కన్యక ప్రవీణ చమత్కృతిఁబొఱజూచి నా
యిచ్చెనునచ్చుఁబోయుచుఁ గృతేచ్ఛలఁదీర్పుమటంచు వేడుటన్

అంతఁబ్రభూత్తముండలరి యార్త్తశరణ్యతఁ గ్రుమ్మరించి ని
శ్చింతమనంబువిప్పి కవిశేఖర! ముద్రణకౌధనంబు న
ర్పింతునుగాని కావ్యకృతిరీతి సమాత్మ్యున కంకితమ్ముఁ జే
యింతునటంచు భక్తిగురియించివచించె వినమ్రసూచనన్ .

వాడిననామసంపుటల వాటులగోర్కెలు బల్లవించి దో
గాడిముదబ్ధిలేతరఁగ లందుసుఖించుచు వల్లెయంటి, పై
నీడగు భర్త్తవీవెయని? యిచ్చిన నాకృతి, జేనిబత్తితో
జోడుసుగొమ్ము; నిమ్నజుల సోదర! త్యాగమహాభిమానమున్

అంకితము

ఆంధ్రకేసరి బిరుదంబు లందుకొన్న
నాఁడె, దిశలందుఁ దెనుఁగుఁ జెండాతురాయి
విజయదుందుభి రవళిశబ్దించి గవిసి
దళితశాత్రవదుర్గాలఁ దాండవించె.

జిలుఁగుంబాయపు టోణిముత్తియపుఁ దేజీనెక్కి శౌర్యాది శ
క్తుల రూపించి, దురంతశాత్రవుల వ్యాకోచప్రభాధుర్య దీ
ప్తులఁ జెండాడి ప్రసూనమాలికల భాస్వత్కీర్తి గంధంబులన్
దెలుఁగుంగోట్లను నింపెడిన్ దమమహోత్తేజంబు సామాన్యమే?

దీపితవిక్రమంబు జగతీవలయంబున నాటి కీర్తి సం
స్థాపనఁ గేతకీధ్వజ వితానము భారత వీరభూమిలో
దాపి కృశించు తెల్గు సరదారుల నిక్కపుటుక్కుగుండెలో
దాపరమైజ్వలించు పరితాపముదీర్చుచు త్యాగమొద్దుచున్.

ఆంగ్లవీరశ్రేష్ఠు లదరిపోవఁ దుపాకి
కెదురుపోటొడ్డి ఱొమ్మిచ్చినావు
తెలుఁగుతల్లి సిడంబు వెలిగింపఁ జెరసాలఁ
జెమ్మట కన్నీరు జిందినావు
నిజదేశదాస్యంబు నిర్మూలనము సేయఁ
దెలుఁగుకత్తికి సానదీర్చినావు
వాడకత్తి ఖండంబులంజలి ఘటియింప
నాంధ్రశౌర్యాగ్ని వెలార్చినావు

శాత్రవులగుండె గాలమై సర్వదిశల
గుప్పిటనుబట్టి వణకించి గుబ్బటిలగఁ
జేయునీకీర్తి పౌరుష శ్రీవిధంబు
వర్ణనముసేసి తఱచనెవ్వాని తరము?

కులుకుం బచ్చల క్రొత్తబాకు యొఱలో గోరాడ శౌర్యాగ్ని రా
సుల జృంభించుచు మీసముల్ దివురుచున్ శోభించుచూ రేగిబె
బ్బులినోష్ఠన్ జయశాసనాక్షరములన్ బూయించి దిగ్దంతులన్
బులిపింపించు నియోగి సత్ప్రతిభలన్ బూజించు కీర్తిద్యుతిన్.

ఘోరతమిస్రపుంజములగూలి యుగంబుల బండిగాను కం
గారు హాదాటు రాపిడి చికాకు దోసంగుల నీదలేక క
న్నీరు వెలార్చు పంచముల నిక్కవు టంటుతనంపు నీచ దు
ర్భార పరంపరల్ జిడిమి బాసటగూర్చు ప్రకాశరాష్ట్రభూ.

తెలుగుఁబ్రభుత్వవైఖరుల దివ్య ఖండ జయధ్వజాలము
ద్రిలవహాయించి ప్రేముడి స్వతంత్రతవర్తిల వేచియున్న యాం
ధ్రులతొలిబాము నోములకు తూహాలదీక్షల బైఁడిచేను నీ
వలన ఫలించి కీరుతులు బర్వఁదొడంగెను దేశదేశముల్.

తెలుఁగురాడ్డినకరు దివ్యతేజో మహో
మాణిక్యమకుట సంపద్విభూతి
మంత్రితిమ్మరుసు సమగ్రరాజ్య రహస్య
రత్నఖడ్గప్రభా రభస పటిమ
కొండవీటి గుహల కూలివా పోయెడి
శ్రీనాథ కవితా పరిమళంబు

ఎఱగడ్డపాటిపైఁ బరువు నర్పించిన
ఖడ్గతిక్కన శౌర్యకథలబారు.

వీరబొబ్బిలి కడగంట విస్ఫురించు
యాంధ్రతేజంబు నీలోన నవతరించి
యఖిలభారత వర్ష కళ్యాణమహిమ
లుదయమై పొంగి యుఱ్ఱూత లూఁగుచుండె.

భారతమంత నొక్కటిగ పట్టిన పట్టును వీడకుండ దు
ర్వ్యాగ్రమహోగ్ర దాష్ట్యముల బాకుల గ్రుమ్మిన జంకకుండ కం
గారు గదింపకే విజయఘంటికలన్ సడలించి రోషమున్
దీరిచి పోసి మీసముల దిద్దిన బంటువు లోకమూఁగగన్.

కలమును గత్తిగా నడపి గండరనెత్త్రు సుధాజలాల పె
ల్లలల నలుంగు తుంబురుల నార్ద్రి మొనర్చుచు నిన్నుగన్న మా
తెలుఁగుల పోతుగడ్డకు యతీత యశంబుల సందడించి మే
ల్కొలుపుమ వీరగాథలకు కోడెవయస్సులు చెమ్మరింపగన్.

దయఁజూసికొనుమ గోదావరి బుత్తెంచు
కనక రత్నాభిషేకముల కాన్క
ఆలింపుతుంగభద్రానది పఠియించు
వలపుఁగైతల జోలపాటగముల
దీవింపు కృష్ణానదీదేవి గొనివచ్చు
జయమంగళము వీణెయలసొంపు
కృపనాదరింపు శ్రీకృష్ణరాయల కత్తి
బంపుప్రతిష్ఠైక పాశుపతము.

అందుకొను మయ్యా తెలుగు ఖామందులంవు
హార నీరాజ నాది సంభారమణుల
కరుణఁబాలింపు బేదల కంటినీటి
దుఃఖచరితల సంతోష దోహదమున.

స్వాతంత్ర్య భూరినిష్ఠాభేరిమ్రోయించు
రామలింగారెడ్డి ప్రాభవంబు
రాజకీయజ్ఞాన రత్నఖడ్గము ద్రిప్పి
ఘనత జాటించు రంగా ప్రతిజ్ఞ
శాంతియుద్ధంబుల సత్త్వంబు రూపించు
పట్టాభినిస్తుల పౌరుషంబు
పిరికిపందయెడంగ వీరగంధముజిమ్ము
తెలుగుసర్దారు ప్రదీప్తిమహిమ.

శ్రీసరోజినీదేవి, కాళేశరాయ
ప్రథితకోప్రెడ్డి, కూర్మయ్యా, బాపినీడు,
వేంకటప్పయ, సుబ్రాయ విమలప్రభలు
మంగళము గూర్చుగాత యమాత్య నీకు.

పూచిన గొండమల్లియలపుప్పొడి దుమ్ములకమ్మతావు కా
ణాచి వరాలతేరుపయి నల్గుల వెట్టి యుమామహేశు పూ
జాచరణీయభక్తిన వసంతను నీకిడుచుంటి శీలముం
దూచి, వివాహమాడి దయతోఁగరుణింపుమ పెత్తనంబులో

వసంతకుమారి

ప్రథమాశ్వాసము

కాలతరంగిణీ భయదగర్భ తలాంతర సీమలందు భూ
పాలశిఖామణుల్ గులవివాదకులెందరో దేశనాయకుల్
గూలి యుగంబు లబ్దములు గూరుకుజెందినవారో ? యేదియే
హేల గమింపనున్నదో ? మతేరికిదోఁచును భావిమర్మముల్.

మానవుఁ డొక్కయాత్రికుఁ డమర్చినజంత్రము పాంచభౌతికా
ధీన నికృష్టవాంఛలకు దృష్టిపరంపర మోహానంపుట
జ్ఞానముగ్రుమ్మరించెడి యశాశ్వతసార్థవిహీనజీవిసుం
తేనిబరింపఁ డీశ్వరుని దివ్యతరప్రతిభా ప్రబంధముల్.

ఎవడునితాంత ధైర్యమువహించి ముదాన నిజాంతరంగమం
దవగతమైజ్వలించెడి మహత్తర శక్తియుతాగ్నిఁగాంచి యో
ర్చి, వగపుదైన్యమింధనము జేసి తదాగతసుప్రభాళితో
బ్రవిమల తత్కృషిఁగలుపువాఁడె మహాత్ముఁడు నిక్కువంబుగన్

అతనిచెమ్మటబొట్టు లందంకురించును
సర్వప్రపంచ ప్రశాంతమహిమ
అతని యడుఁగుజాడలందుఁ బ్రస్ఫుటమగు
దేశాభ్యుదయ భాగధేయ ఫలము

అతని విజ్ఞాన దివ్యజ్యోతు లందుద్భ
వించు లోకోత్తరప్రీణనంబు
అతని నెత్తురుచెమ్మలందుఁ బ్రతిఫలించు
పరమదరిద్రుల సిరులకుప్ప
పూజ్యుఁడై రాజ్యతంత్రాంగముల భరించు
నధిపుఁడై జ్ఞానియై త్యాగియై మునాన
నాతఁడూరేగుచుండు దిగంతరాళ
మత్తసితవారణంపు టంబారులందు.

ఆతతనిష్ప్రయోజకపుటాశలయందు మనస్సునిల్పి ని
ష్ణాతలునై విశేషధనసంపదలార్జనఁ జేసి, దానిసం
ఖ్యాతిగ దానధర్మములకై వినియోగమొనర్చుచున్ పరం
జ్యోతిమహత్త్వ తత్త్వపరిశోధన జేతురు సజ్జనోత్తముల్.

యాత్రికులయ్యుఁ గొందఱు మహత్తరకార్యరథాలనెక్కి స
న్మిత్రతఁగొంతయేగి దృఢనిశ్చయభావమువీడి యైహికీ
నూత్రిసుఖైకదేవతను స్తోత్రముజేయుచుఁ దత్ప్రయత్నపుం
బాత్రముదీఱనంచలరు, బంధునధోగతి గర్భసీమలన్

చీకుకువాయి చేడియలు జేగురుముత్తియపూసగుత్తిఁ గ్రొం
జీఁకటిపేదరాల కిడి చెన్ను వహించెడి జాంబునింటఁ బే
రాకటమూల్గుశంభుఁడను నద్రికుమారవరుండొకండు యా
త్రికుఁడుగాను బుట్టెను విధేయత మోమునలంకరింపగన్

పుట్టి హిమాద్రివంటి పరిపూర్ణ యశస్సులురాణఁజెందఁ జా
పట్టెడి భావిజీవితముపై మృదులంబగు లేఁతచూపులన్
బెట్టి మనఃప్రభావములవిప్పి శుభోదయ మార్గసిద్ధికై
గట్టిప్రయత్నమున్ సలుపగాదలమొత్తదలంచెధీరతన్

అతని జాతకచర్య మహోఫలమ్ము
లజుని పుస్తక భాండారమందుఁజదివి
తన్మయత్వంబున దరిద్రతావధూటి
కౌఁగిలింత పట్టాభిషేకమ్మొనర్చె.

పరమదారిద్ర్య దేవత మురిసి గురియు
స్తన్యముల గ్రోలఁగలుఁగు ప్రశస్తభాగ్య
మొందఁజికిబుడమిలభించు నింపుఁగులుకు
నిండుగీరితి పండువెన్నెలలుగాయ.

అతిచాంచల్య విశాలభాగ్యమిడు స్తన్యప్రభావాభ్యున్నతిన్
జతలైపెంపగు కండరంబుల వృథాసౌందర్యసౌభాగ్యసా
రతకన్నన్, ముదమార లేమియిడు క్షీరాలాత్మ దాహంబుఁదీ
ర్చుతుషారామృతమౌ, యశోమహిమప్రచుర్యంబు
లొప్పారగన్.

సరసాన్నసారప్రసార విహీనత
వసరి దేహంబు జిక్కినమఁజేమి !
స్థిరసౌఖ్యభోగా త్త పరవశత్వము లేక
మనసు మలమల మాడినమఁజేమి !

అజ్ఞానజగమునందడుగంటి తులలేని
సిలుగులంజెంది యేడ్చినను నేమి!
నిస్సహాయకశోచనీయ బీభత్సచే
నలసి దుఃఖాకులుఁ డైననేమి!
ఆతఁడోడ్చు కన్నీటి దుగ్ధాబ్ధినుండి
రగులు నిట్టూర్పు పొగ మమారములనుండి
బాడము విజ్ఞాన లక్ష్మి సంపూజ్యశస్త
కీర్తి; దిగ్దేశముల వణకింపఁజేయు.

అస్థిపంజర సాధగర్భాంతరముల
వెలిఁగినవికావు వరదీపకళికలెన్నొ?
రాజులెందరో? యైశ్వర్యరాశిపిడి
కోరి లేమిని దర్శించుకొనిరి కారె?

తనమాహాత్మ్య మెఱింగి పైకొను నితాంత క్లాంతఝంఝానిలో
ల్బణబాణాల కొకింతఁ దొట్రిలక సద్భావప్రసూనాల ప్రో
వునఁ బూజింప, సుగంధతైలములచేఁ బ్రోక్షించి లోకోన్నతా
సనభాగ్యంబులఁ గ్రుమ్మరించును సముత్సాహంబు సంధిల్లగా

తనవికారస్వరూప పాత్రినుఁగనుగొని
యమ్మొయని భీతిఁజెందెడి యెమ్మెగాండ్ర
నెంచి జగతికి జోలెగట్టించి త్రిప్పు
మీఁదుక్రిందుగ, క్రిందును మీఁదుఁ జేసి.

జ్ఞానవిశాలశక్తులు, ప్రశస్తమహోన్నత సత్యశీల సం
ధానము, భావనిశ్చయము, దానగుణోన్నత వైభవంబు, వై
జ్ఞానిక సంప్రదాయము, విచారణదక్షత, లేమినేర్పు పా
ఠానలభించు నీవులముటాలు మనుష్యుని భావివృద్ధికిన్.

కలమాన్నంబుల నారగించినను, బంగారంపు టుయ్యాలలన్
వలపుంగుల్కుల నిద్రఁజెందినను, భాస్వత్సౌధ సింహాసనం
బులఁగ్రీడాదుల సల్పియున్న నొకచో బూజ్యప్రభావాఢ్యుడై
పొలుపున్ భాసిలకుండునే మొగద ? శంభుండెంత కీర్త్యంశుఁడో

అణువై పుట్టిన వానిశక్తుల విపర్యస్తప్రభావంబు పా
వనమై మేరువుసేయు కార్యముల సంభావించి యొక్కొక్క పా
టునఁజేయించు నొకొక్క కాలమున, కూడుంగుడ్డ లేకుండగా
మనుజేంద్రాదుల నేడిపించు యుగధర్మంబిట్లు వర్తించెడిన్.

పాసరంగాఁదుల లేని కష్టశరముల్ పుంఖాను పుంఖంబు లా
తసిదార్కొన్న రవంతచింతిలక యంతశ్శక్తులన్విప్పి నే
ర్పునఁదానొజ్జల దృష్టికిన్ గురియునై పూరించెవిద్యార్థి జీ
వనవారాశిని దాటుసేవలెటులో బ్రాగ్జన్మ భాగ్యంబునన్.

వసుధలో మహాపురుషుల భావిజీవి
తంబులకు శైశవంబేగదా ప్రధాన
మైన చక్కనిమున్నుడియై యొకంట
రాణఁజెందు నెల్లెడలఁ బరాక్రమింప.

సూర్యభగవానుని ప్రభావిశుద్ధ కలిత
జీవనంబంత దొల్తఁ బ్రాచీనగమునఁ
గోఁచురక్తాభయందె గంతులనుబెట్టి
వలపుఁగులుకులతోడ సంపతిలుచుండు.

పుట్టినది పేదకులమైనఁ బొంగరుబోతు
కాక తనమహాగుణముల కాంతిజిమ్మి
కడఁగి కడగండ్ల కాలుచీఁకటుల నడఁచి
యాత్రసాగింప దృఢనిశ్చయాత్ముఁడయ్యె.

పాపము! గండు పేద గుణవంతులనందగువారి జాబితా
లోపలమిన్న కీర్తి వెలుంగు బయల్గఁబచారు సేయఁగా
బ్రాపక భాగ్యమున్గొన విరామము లేని తపస్సుఁజేయు దీ
క్షాపరతంత్రుఁ డాప్రభు ప్రశస్తవదాన్యుఁడు కల్గినంతలో

మాతృగర్భమునందె మనుజకోటిదురంత
    కష్టప్రబంధముల్ గఱచినాడు
జగతికి భూతహింసావర్జిత సమస్య
    తైలాభిషేకంబుఁ దనిపినాఁడు
నిట్టూర్పుగాడ్పుల నిగుడు పేదలపైన
    కరుణారసంబుల గురిసినాఁడు
దిశలంటి తిండిగ్రించి తిరుగులేమికి త్యాగ
    శీలగంధంబులఁ జేర్చినాడు

కడఁగికన్నీటి పన్నీటి కాన్కలంపు
గండుపేదల హృదయోపకార్యసీమ
లందుఁబాడుకొన్నాఁడు దుఃఖాంతగీతి
ధీరసహానంపు వీణాతంత్రీరవమున.

నిండుజవ్వన మవ్వము నెలముకొనియె
పాంచభౌతిక దేహసంబంధశక్తి
వజ్రముల తలంబ్రాలతోఁ ప్రకృతి కన్య
దీవనములంపె కీర్తిచంద్రికలుముసర.

చిక్కని నవ్వుక్రొంజిగి మోముదమ్మిపై
భావుకజ్యోతులు ప్రతిఫలించు
ప్రథితజిహ్వాక నాట్యరంగస్థలంబున
భారతీదేవి పొంగారుచుండు
జుంటితేనియ వానజొబ్బిలు వాక్కుల
వినయభావాలు బర్వెత్తుచుండు
ధీరమా హృదయకేదార సీమలకరు
ణాస్రవంతులు ప్రయాణంబుసేయు
కడుపుఁజిచ్చున నలిదేటి కాలగతికిఁ
బ్రాణదానంబు జేసినవారి పాడు
వడ్డ గోరీలపైఁబడి ప్రకృతి కాంత
చెదుగు యేల్బడుల దలంపుఁజేయుచుండు.

కాఱుచీఁకటులల్లు గవిసివంచించెడి
వలపుటుచ్చుల కౌగ్గిపట్టుబడక
కులపర్వతంబులవలెఁ బెచ్చుబెరుగున
హంకారమునకు సన్న్యాసమొసఁగి
కాఱుదెబ్బలిరీతిఁ గాండ్రించుగర్వ ప్ర
భంజనమున వెనుకంజవైచి
మబ్బుతెరలపోల్కి మాఱ్కొను నాశాపి
శాచీప్రతిభకుప్రశాంతిఁ జెప్పి

దుఃఖ సామ్రాజ్యమందు నెత్తురులు గుఁసి
యధికసౌభాగ్య భాగ్యంబు లావహిల్ల
జ్ఞానశక్తుల వికసించినాఁడు దిశలు
భ్రమసి నిర్వ్యాజమోద బాష్పములు గురియ

అతని హృదబ్జ సీమను విహారమొనర్చెడి శాంతిసత్యదే
వతముదమార బేదలయవారిత బాధలనాలకించి యం
చిత కరుణా తరంగములఁజిమ్మి దృగశ్రుల సేదదీర్చి దు
ర్గతి చరితార్థగాథల గరంబెడలించు బ్రశాంత దృష్టితో.

కాని విధాతవ్రాసిన ప్రకారము నాతని సద్గుణంపు సాం
బ్రాణి పరిమళంబుల ప్రభావ పరంపరజువ్వారింపఁగా
మానెమటెందుకో; మనుజమాత్రుల బుద్ధులకందరాని వై
జ్ఞానిక కావ్యమందితని జాతకచర్యలు ముందెటున్నవో.

కూలికిదోసిలొగ్గి తనకూటికొఱంత యొకింత దీర్చుకొం
చాలుఁడి యాలుబిడ్డల క్షుధానల సంజనితోగ్రదుఃఖపుం
గీలల నశ్రువర్షముల గీటడగించుచుఁ గష్టజీవియై
కాలవిపత్తులన్గనుల గాంచుచు రాశికినబ్బురంబునన్.

నెలవుల్ జిక్కక కూటికై క్షుభితులై నీచాతినీచంపులో
యలగన్నీరు వెలార్చుపంచముల బ్రాలైయున్న యస్పృశ్యతా
నలమార్పించి స్వతంత్రులై బ్రతుక నండల్ లేని తద్దేశ దుః
ఖలతౌఘంబులఁదుంచి ప్రాపుఁగఱపంగా బూనెధీరాత్ముఁడై.

కూటికి లేకయే సతము గొందలమందుట సామరస్యమన్
మాటలెఱుంగనట్టి కడుమందుల యిండ్లజనించిభూరికా
ర్యాటవిలోఁ జరింపఁగ బ్రయత్నమొనర్చుటటన్నచిత్రమా
నాటకరంగమై వెలసె నాలుగుదిక్కులు గేలిసేయఁగన్.

తత సంసార భయాబ్ధి వీచికల యాతాయాత విక్లాంతసం
తతికిం జెచ్చెఱ బ్రాణమొడ్డి, చిఱు చింతాకంతభీతిల్ల కా
తత విజ్ఞానవిశేషమార్గముల సంధానించి లోకోత్తరాం
చిత సేవాధ్వజ మెత్తెగాఁ దలఁచె నిస్సీమాప్రభావంబునన్.

కారణజన్ములై వెలసి క్రచ్చు భయావహ రాక్షసాళితో
బోరి దిగంతరాళములఁ బూతయశంబును గుత్తకున్ గొనన్
గోరు మహానుభావులునకుంఠితచిత్తులు, మర్మభేదమై
కారణబద్ధమైన కడగండ్ల గణింపరు ధారుణీస్థలిన్.

తనదేశాభ్యుదయంబటన్నఁ తన సౌదర్య ప్రభావంబటు
న్నను. శైథిల్యమహాంధ్ర పట్టణసుఖానందానుభాగ్యంబుల
న్నను, గొన్నెత్తురు నాడునాడులను సంధానించి రేకెత్తిపాం
చును. నిర్హేతుక మోదభావములుహృద్గోళంబునన్ మొల్వఁగన్.

మానవుఁడై జనించి కల మర్మమెఱింగిన జ్ఞానవేత్తయై
ప్రాణికోటిఁ బరిభావరీతిభఁ బొందఁ గడంగిననాఁడు దగరితన్
క్షీణతఁ జెందు స్వీయమత సేవకు రక్తము జిందనట్టియ
వ్వాని యశస్సు జన్మఫల భాగ్యము గాల్చునె? నేల గల్చునే?

ప్రాణము గుప్పఁబోసి పలుభంగుల ముప్పుల జెందియైననుం
గానసీమ లందుఁ గల కాలము వాసముసేసి యైనగా
ని ! నరుఁడైన వాడు గణనీయముగా నిజసంఘుసేవకై
ప్రాణి శ్రమింపఁగావలె ప్రపూజ్యుఁడువాడె సమస్తమర్త్యులన్.

అనమాన ప్రద మంటుదోసమును నాయందుంచి కోపాగ్నిచే
త వెలింబెట్టి, దురంత కష్టముల బొందంజేయఁగాఁ బూనినా
రెవరో? వారలెనన్నుఁ బ్రోవవలె. నంతే కాని దిక్కెవ్వరీ
యవనిన్ మమ్ముకలచక్కజూచి సమభాగ్యంబిచ్చి రక్షింపగన్.

అనగ జన్మల నెట్ట నత్యాగబుద్ధి
యందు నా యుద్ధరణ విధంబమరి యుండి
కాలపరివర్త్య దేవత కరుణ కొఱకు
స్వాగతంబిడ నుంటి పుష్పాలతోడ.

జిలుఁగు బత్తిని జిమ్మి ఆర్యుల ముటాకు
తెలుఁగు బాసను నేర్పి యాధిక్యమొసఁగి
గడ్డ మాహాత్మ్య మెఱిగించు కలిమిఁ గూర్చి
తొలుత బెంచిన యాదిమాంధ్రుండ నేను.

అట్టి నాకిట్టి దుఃస్థితు లావరింపఁ
గారణంబేమి నాదుమౌర్ఖ్యంబ; లేక
తెలివి లోపమా! నిజసంఘబలము లేమి
యా! అగౌరవ పాత్రమునాది నుండి,

భరత రఘురామ నల చక్రవర్తులాది
నృపుల బాలన గనులార నేఁటి వఱకు
గనుచుఁ గష్ట సౌఖ్యములకు గరము లొగ్గి
గడ్డగని పెట్టుకొని యున్నఘనకు లుండ!

కరవైదిక్కులు బీఁటవాఱె నను దుష్కాల పరిభావాన చి
చ్చుఱబాణౌఘపరంపరల్ గురిసి రాజ్యభ్రష్టులం జేసినన్
బరువుంగుల్కాడి తెల్గుబిడ్డనగు నావైజ్ఞాన ధైర్యాల కుం
బురుఁడెవ్వారలనంత పౌరుష బలంబుల్ జూపి దీపింపఁగన్.

తెలుఁగువాఙ్మయ మందుగల తీపిహారియించి
మిన్నేటియలలతో మేళవించి
పగఱనెత్తుటి వానవరదలోఁ గ్రీడించి
కనకశైలంపు గద్దెనువసించి!

మునిజనంబుల తపోముఖ్యమార్గముగాంచి
భక్తిసమాధిలోఁ బవ్వళించి !
పెంపారుకీరితి పెండ్లిపందిరులందు
జవ్వాజి పునుగు వసంతమాడి !
దిక్పతులుజల్లు బెగడుచెంద్రికము దోఁగి
తేనగవునిగ్గు మ్రోలమల్లియలు జల్ల
ఘనతరానందరసతరంగముల మీఁద
త్రుళ్లిదూగుచు దిరుగునాంధ్రుండ నేను.

భాషౌషధులబెంచి బ్రబలిన తుంగ భ
ద్రాతరంగములపైఁ దాండవించి
పాపాపహంబునై బరగు గోదావరి
పచ్చికబయలుల బవ్వళించి
ముక్కారు బంగారు ముద్దల బండించు
పూతకృష్ణమ్మకు బూజచేసి
చవులూరు కమ్మని కవనంబు మొలిపించు
పెనుపినాకినితోడ వియ్యమంది
తిక్కనామాత్యుఁ గైతంపుఁ దీపిఁగ్రోలి
పరమముదమున నాంధ్రుల వైభవంబు
ఖ్యాతిసౌధాల తూగుటుయ్యాలలనొరగి
దొలుతగర్వించు నాదిమాంధ్రుండ నేను.

భారతభూమియందుఁగల భాగ్యపరంపరఁ బీసపాలునం
దాఱవవంతు నిమ్నజులకై మునుపంపిణిసేయలేదొకో?
చేరఁడు నెత్తురున్నగముచేసి ముదంబున నన్నుఁగన్నయీ
భారతమాత కేల బహుభంగుల నాపయిఁగోప తాపముల్.

కారణంబునమున్న మావీరవరులు
త్యాగశీలంబు జగతికి ధారవోసి
పరముజేరిరి భౌతికవాంఛవీడి
వారిసేవలు నాకేమి ప్రాప్తిఁగూర్చె.

సామ్రాజ్య దేవత సాగనంపిన నాఁడు
బుద్ధుని కేమని బోధఁజేసె !
వేదంబులేమని వెలిఁబుచ్చుటకు వివే
కానందుననిపెనయ్యె మెరికాకు !
జగమెమిథ్యమటంచు సన్న్యసించినశంక
రునకు నద్వైతమేమని వచించె !
మక్కామసీదు ధర్మప్రబోధకు మహ
మ్మదు వక్త కేమి సమ్మదము గూర్చె !

చెలఁగిమదఖండ భరతభూముల జనించి
భావిజగతికి కర్తవ్య పాఠమేమి
గఱపినట్లుగ శాస్త్రముల్ గానబడవె?
అస్మదస్పృశ్యతా జాడ్యమంతరింప.

కులహీనాత్ముల రక్షణార్థమయినేఁ గ్రొంగొత్త స్వర్గంబులో
పలభాసిల్లు ప్రశాంత భోగముల సర్వ ప్రాభవాసీ కముఁ
డాలఁగం జేసి జనించినాననిన యెంతో క్రీస్తు తత్త్వంబులో
మిళితంబైమన గాంధి యీ భరతభూమిం బుట్టె రాజర్షియై.

ఆకలి దప్పులందాశ లేశము లేక
ప్రాణంబు నరికట్టు పరమయోగి
కష్టంబులను సాత్త్వికపుఁ దులఁ దూఁచి యో
దార్పు శాసించెడి ధార్మికుండు
శాంతి యుద్ధంబుతో జగమును వణికించు
పరువంపు గుండె నిబ్బరపు మగడు.
పరుల కష్టాలకు బాష్పముల్ వర్షించు
నుద్దిలేనట్టి మహోపకారి
ధరసమాధాన వేద విద్యారహస్య
శాంతి మంత్రార్థతలు వెదఁజల్లి, దేశ
దేశముల తోడ ఁ కొన్న ధీరమాళి!
అతుల విజ్ఞాని గాంధి మహాత్ముఁ డెలమి.

చిల్లి గవ్వయు లేక సిడమెత్తి దిక్కుల
రక్షింపఁ దొరకొన్న భిక్షుకుండు.
నెట్టనయిష్టమే చట్టం బొనర్చి పా
లించు కిరీటంబు లేని రాజు

జోగెత్తుకొని కీర్తి శుద్ధాంతముల శయ
నింపఁగా మఱేఁగిన నిత్యభోగి
కడుపారనే పూటగంజి లేకయె నిత్య
సంతర్పణము సేయుసదమలుండు
భరత ఖండంపుఁ దుల లేని పార్థివంబు
హస్తపుంగుమ్మెటలపైఁ బ్రశస్త చిత్త
శాంతమున బాడుకొను వృద్ధ జంగమయ్యె
ఘనసముజ్జ్వల వీరుండు గాంధి, మాని.

అగళించినాఁడు దిగంతములనితాంత
శాసనశిఖిశిఖాచయము జిమ్మె
వెదఁజల్లినాఁడు దుర్మదశాత్రవాసిక
దంతి మస్తిష్క ముక్తా ఫలములు
కురియించినాఁడు దుర్భర దేశ దాస్యంబు
దునుమాడ జాలు నెత్తురుల వాన
విరజిమ్మినాఁడు గభీరుల స్మరణీయ
పుంజిలుంగుటోర్పు కప్పురపు దుమ్ము
ఎట్టి శుభగడియను జనియించినాఁడొ?
గాని! సృష్టిణు వణువు గర్భాన నిండి
వెలుఁగఁ దొడఁగె జ్ఞానజ్యోతి వివిధగతుల
దివ్య దజరామ రస్థైర్య తేజ మొంది.

కొన ప్రాణముల తోడకుమిలి కూలారినన్
బగ్గ దీర్చను బొందినొగ్గినాఁడు
జడియుంచు గాడ్పులు సల్లాపమాడినన్
శ్రమకు నెదుర్కోలు సలిపి నాఁడు
అహారహంబును దిండి కల్లాడి మాడినన్
స్వాతంత్ర్యము గడింప సాగినాఁడు
రక్త నాళంబుల రాణదగ్గెనె కాని
జ్ఞానంబు వెగఁజల్ల బూనినాఁడు
భరతమాతకు జయగీతి బాడినాఁడు
కుళ్లునుకు వాడ మెఱుగని కొలువు సేయ
త్యాగ మర్పించు కొన్న వదాన్యరాశి
దీర్ఘ శాంతుఁడు మన గాంధి ధీర వరుఁడు.

నాకులరక్షణార్థపుఁ బ్రిణాళిక లే వగనెత్తి యంటుకొ్రిం
జేఁకటిబాపి మేడఁబువ్వుసెజ్జల కూర్కెడునగ్రిజాతులన్
మేకొనిమేలుకొల్పి యొకమేల్మియుగంబును బాదుకొల్పినా
యీకడగండ్లదాస్యము జయింపశ్రిమించిన పూజ్యుఁడాతఁడే

కూడుమఱచినాఁడు సుఖాలగోరు కొనక
పంచములపాటుఁ గన్నారఁ బాఱఁజూచి
యంటుబాపి స్వాతంత్ర్య భాగ్యంబుఁగూర్చ
వెలసినాఁడు తపముజేసి విసివినాఁడు !

ధర మహాయుగంబులు మేటితపము సేయు
వీలుగానట్టి కార్యదుర్గాల గెలిచి
విజయదుందుభి మ్రోయించు వీరవరుని
కిదె నమస్కృతు లర్పింతు ఋణముదీఱ!

అని యత్యుత్తమగాంధిమహాని యసహాయప్రాజ్యయోగంబుచిం
తన ముక్తి జేయుచుశంభుఁడంత్యజుల బాధల్ దీర్చి సౌఖ్యంబు బెం
పను నే శేనియు పూనిఘోర కృషిదీర్పన్ ముఖ్యమంచెంచుచున్
తనదాజీవిత మేతదర్థమున సంధానింపదీక్షన్ గొనెన్,

అంత కంతకు నాంతర్య మందుఁ బాడమి
ముసురు కొనివచ్చు భావాల మోపుదలకు
తట్టుకోలేక బహుళ సంతప్తుఁ డగుచుఁ
జెలఁగి పయనించె నిజకులసేవఁ జేయ.

అది నిశీథినీ దేవి నాట్యంబులాడు
జిలుగు కాఁదారి మాఁదారి, వలువు సృష్టి
కన్నుమూసెను, రోదసీగర్భ సీమ
మహిమ నిశ్శబ్ద మైమాటు మణఁగి యుండె.

కత్తికి వీరపూజలను గాదని శాంతికి గాన్క లిచ్చి క్రొ
న్నెత్తుటి వాఁకలో మునుఁగ నీచపథంబని జింతజేసి పూ
గుత్తుల వీడు కోలులనుగుంద మసంస్కృతి లేమ కిచ్చిక
న్నెత్తి రవంత బిడ్డల గణింపక తన్నిశిసాగినంతటన్

గుండెరాయి జేసికొని నిబ్బరంబున
దారి కొంత నడచు, తన పురంబు
వంకచూచి మరల పరిపరి విధముల
బరితపించు విడిచి యరుగలేక.

మా పెద్దలు బలసమార్జన చెమటతో
ధనము గూరిచిన క్షేత్రంబు లివ్వె
నా పూర్వ పురుషులందరు కూటి కల్లాడి
కనలి దాగిన వల్లకాడు లివ్వె
మా జనాళికి దాస్యమర్మంపు సాములు
నేర్పిన పున్నెంపు నేల లివ్వె
నా జాతి ధర్మమంతయును జెండాడి మూ
ఢత నొసంగిన పాతగడ్డ లివ్వె
చదువు సంజలమర్మంబు సొంతమెఱిగి
నన్నుగాదని విడనాడి నాయఖండ
భోగములఁ జరించు మదాంధ్రభూములివ్వె
అక్కటా! యెట్లు విడనాడి యరుగువాడ.

అని కొంతేగును తత్తరించు నిజజాయాపుత్ర సంసారయా
తన బంధంబు లనంతమై హృదయ పద్మప్లావన ప్రేమసా
ధనకుల్యంబులు సాగనీయక దురంత క్లాంత చేతస్కుఁడై
కనులన్ నీరు దొలంచు గ్రుంకునొక దుఃఖక్లిన్న భూమిస్థలిన్.

కనుఱెప్ప తెరలసందున జిందులం ద్రొక్కు
వలపు బిడ్డల పోలికల పటంబు
ప్రేమమయ జగాన బీడించు రక్తాభి
మానంపు వాహినీ మహిత శక్తి
ఆంతరంగికసీమ నట్టేటునడ యాడు
సంసార యాతనాసక్తి పీడ
అడుగడ్గునకు సంశయపు దేవి బంధించు
దారావియోగ దుర్దాంత బాధ
జాలి గలిఁగిన యతని హృజ్జగముజుట్టి
కుప్పిగంతులు వేయుచు గూడివచ్చు
భావవిన్యాసముల రుత్త పాటుజేయు
కార్య భగ్నంబొనర్చుచు గదలకుండ.

తన రక్తంబయి పుత్ర రూపమున ముద్రంజెంది నిర్భాగ్యత న్వనటంజెందు తనూజ కాంతల ముఖప్రసాద వైక్లబ్యమూ తని బంధించి దురంత దుష్కృతులతో తప్తంబొనర్పంజివా లున బ్రేమంపువిమానమెక్కి ఋలుజేయఁ యాత్రచాలించుచుఁ.

చేరి మనస్కరింపక వసింపగృహంబున డెందమందుఁ బెం పారు స్వజాతి రక్షణమహత్తర పౌరుషవాత పోత సం చార పరాక్రమంబులకు శక్తినిరూఢతఁ గాన్కనిచ్చి నిం డాయుముదాన నాతడుప్రయాణ మొనర్పను సాహసించుచుఁ.

"మన కులాభ్యుదయోన్నతి మహిమఁగోరి
ప్రాణముల నైన మారొడ్డ బాలు పడితి,
సరకుగొనకుంటి సంసారసారహీన
తుచ్ఛసుఖముల ధైర్యంబుదులను దూచి.

నాకు నైనీవు దిగులు సంద్రమున గూలి
గడియ యొక్కయుగంబుగా గడప వలదు
వీరపత్నివి పున్నెంపు విరులదాగు
నీతి కింజల్క శోభతో నెగడుమింక.

నీపతివ్రతాధర్మంబు నిఖలభార
తావనికి మేలు బంతియై యలరుభంగి
త్యాగము వెలార్చి పౌరుషస్థాపనమున
వఱలుభరతఖండైకసత్ప్రతిభఁజాటి.

చదువుల నాఱితేఱి వికసన్నవశక్తి బయల్పడంగఁగా
నెదుగుచు నిబ్బరంబుగురియించు వసంతకుమారి కూఁతు నీ
యదుపున బెంచుచున్ మనకులాభ్యుదయోన్నతికై శ్రమింపగా
సదమలవీరవాక్కుల రసంబుల నుగ్గులునూరి పోయుమా.

భారతదేశకాంతల ప్రభావపరాక్రమ వీరగాథ సం
చారము సేయుచున్నయది సత్కవిశేఖర కావ్యకాంతకున్
హారతులిచ్చి శాశ్వత నితాంత యశస్సు గడించి ప్రేయసీ!
బోరుయదిక్కులందు బరిపూర్ణజయంబును గాంచునంతకున్."

చిత్తమునందుఁ బాదుకొని చిందర వందర చేయుచున్న నా
యత్త నిగూఢభావనివహప్రతిబంధక బాధలన్ని రే
కెత్తిన ధైర్యపున్ని సిత హేతిబలంబున నుగ్గుజేయఁదా
నుత్తర మిట్లువ్రాసి తనయుగ్మలి కొంగున గట్టి భక్తితో

పుష్పగంధము గుప్పబోసి బత్తివెలార్చి
కొంగవాల్కత్తికి గొలువుజేసి
రచ్చలోఁ బెద్దయై రాఁబోవు నిజకుల
స్థితిఁ దలంపని తాతచిత్తమెంచి
పసుపు కుంకుమపు ధూపములతోడ నరుంధ
తీ దేవిమాంగల్య దీప్తి కెఱఁగి
శ్రీ దేవి పెంచిన చిన్నబీరమనీడు
శౌర్యప్రభావంబు సన్నుతించి

పరమ పావని మాతంగి పాదపద్మ
ములను ధ్యానించి ముప్పదిమూడు బిరుదు
వీరపద్యములఁ బఠించి భీతిలేని
యాత్రసాగించె శంభుఁ డాయాస మనక.

సమాప్తము.

ద్వితీయాశ్వాసము

తూరుపు గొండసానువుల తోయజబాంధవుఁడఱ్ఱుఁజాచి డి
వ్యారుణరాగరథ్యల విహారమొనర్ప నుపక్రమించె ని
ద్రారమ సృష్టిచిత్రి సుఖదంపు టుయ్యేలలఁ దాండవించె వి
స్తారకలధ్వనుల్ సలుపసాగె శుకాది శకుంత సంతతుల్.

మలయవాతూలంపు మగవాని కెంగేలు
ముద్దాడ మరఁగె పుప్పొడి మిటారి
కోయిల కొసరింపుఁగూఁతల మాధురీ
శ్రుతుల రాణించె ప్రకృతి వధూటి
క్రొంగ్రొత్త కిరణాల కులుకు బాపల తీవి
నిశ్వసించె తమస్వినీ చిరంటి
తూనీగ చిఱుఱెక్క తొంపలి సురటీల
సల్లాపమరసె నుషాలతాంగి

తూరుపు జిగిర్చె గిరణకాంతుల పసందు
దిశల నవ్వించె సృష్టిప్రదీప్తిఁ జెందె
వెయ్యి గుఱ్ఱాలస్వారి గావించి ప్రొద్దు
పద్మినీకేళి దేలంగ బయనమయ్యె.

పిదురను మేల్కొని బిడ్డల
సొదఁదీర్పఁగఁ బాగిలి మగువ శోషిలుచుండన్
పదిగంటల పొద్దెక్కిన
విదితముగాకుండె మగడు వెడలిన జాడల్.

గండభాగంబుఁ గన్నీరు గౌగిలింప
వేదనాదావ్య భూతంబు వియ్యమొంద
చిత్తము సితాంత దుఃఖాగ్నిచే దహింప
నొకయగాధ వారాశి వీచికల మునఁగె.

వినయమునేత్రి పద్మదళవీధులలో నడయాడ జాలితోన్
దనపతిజాడకై పురమునంగల యిండుల వాడవాడల
న్నొనుగుచుగుమ్మరించుచును గూఁతలవేయుచువచ్చునెప్పుడో
యని సమయానకై దెసలనారయు చుండెను నంగలార్పుతోన్.

మగని విపద్దశాధిక సమస్యవితర్కపిశాచి భ్రూకుటీ
ద్విగుణిత విస్ఫులింగ కణవిస్తృత భీకర బంధనంబుచే
వగరుచుఁగంటినీరులను వాపుకొనంగను పైటకొంగుచే
తఁగొనిహతాత్తుగా సరసె తద్దయునాధుని జాబు సొంతమున్

అరసి తదంతరంగమున నట్టిటుగొంచెము జింతజేసినే
వరులగు ముద్దుబిడ్డల కథాపరివర్తన దుఃఖకాండ దు
ర్భర పరిమాణమున్గొలఁతఁ బట్టకధైర్య రసో చితార్థపున్
బురుజులనెక్కి కీరితి చమూ జయభేరుల నిక్వణింపఁగన్.

ఒడలు చలించె నిస్తుల మహోన్నత పౌరుష రక్తవాహినుల్
బొడమిన స్రవింపగాఁ దొడఁగె పూనిక రేగి నరంబులందు యి
బ్బడియనురాగమున్మగని పై గురియించి దయారసంబు నం
బరమున జల్లె దీవనపు బచ్చలు దాపిన మేల్మిపల్లకిన్.

కడఁగి నికృష్టమైగవియు గష్టసుఖంబుల జంటమాచి కా
అడవులఁ జెల్మిజేసి చరితార్థినియై జగదేకకీర్తితో
నొడయుని భావదేవత మహోజ్జ్వల సౌధములోఁ జరింపఁగా
నడుగులు వెట్టె దీమసపు టత్తరుజల్లును మైన స్రవింపగన్.

బోనము లేదు చేతదిన బొక్కెడు, కల్గినదంత లేమి స్వా
ధీనము చేసి భద్రమని తేఁపకు తేఁపకు జెప్పి ఆంధ్రికిన్
ప్రాణపదంపు టారతుల బంపుచు జేయనిగీర్తిఁ జేసి మో
దాన బ్రయాణమై పురముదాటె నిసుంగులు దేబరింపగన్.

అది ఘోరాగ్నికణంబులన్గురియు మధ్యాహ్నంబు జిట్టాడు తు
మ్మెద సంతానము తమ్మిలో నొదగి యున్మేషింపగా మానె పు
ష్పదళంపుంజెలులోఁ రసిల్లుచును మోముల్ వాంచె దుర్వారశో
కదవాగ్నింబడి కాంతి దప్పెను దిశల్ ఘర్మాబ్ధి నోలాడుచున్.

వేసవికాలరాక్షసి గభీరపరాక్రమవహ్నిఖండ బా
ణాసనధారియై కువలయాంగనతో సమరంబుసల్పి ని
శ్శ్వాసము రేపుచుం బ్రకృతిభాగ్యము సర్వముసంహరించి సిం
హాసనమెక్కెఁ ఠీవి దొలకాడఁగ నాతపరాజ్యమేలఁగన్

పడమటిగాడ్పు శాత్రవులు బన్నినవాఁడి మయూఖజాలముఁ
గడుసుదనాన రువ్వుచు వికారము బ్రాణుల నెమ్మనంబులోఁ
బడిన డయాడ జేయునెడ బాపము శంభుని ధర్మపత్ని కా
అసువుల జొచ్చె డింభకుల ముష్రి జలంబుల మున్గి తేలఁగన్.

చెమ్మట ముత్తెముల్ శ్రమకు జిక్కిన మైనునుక్రొంబసిండిపూ
రెమ్మల నిగ్గుజగ్గుల వరించి ముదంబున జెక్కుటద్దపుఁ
గుమ్మములందు నాట్యకళకుం బస దిద్దు ప్రశస్తరోమపుం
దుమ్మెదబాఱు క్రొమ్మెఱుగుతోఁ బరిహాసము లాడునట్లుగన్.

మలల గమించు నాత్మశిశు మార్దవసౌహృద పద్మషండముల్
మలముల కూటికై బొగిలి మాఁడ్కను శోభకుఁదావు లేక లో
యలఁబడి నిర్గమింపనసహాయత పూనికమై జెలంగగాఁ
గలఁగుచుఁ దప్పుకోనలవిగాక సరాసరిసాగినంతటన్.

పిడియేన్గుపిండులు ఫెళ్ళు ఫెళ్ళుమని వృ
క్షములచేధించు దొండములచాచి
సింహశార్దూలముల్ జెలఁగిజింకల నల్ల
గ్రోలు నఖంపు బాకులవిదల్చి
ఘుర్ఘురధ్వనులతో గోరాడుగుహాలపై
కొదమపందులు ముస్తెపదనులెఱపి
పుట్టలవెనుకచూపుమెకాలు చెదలు దం
దులబోరుమొండి పట్టుల రగిల్చి

సత్త్వఘీంకృతులకు బ్రతిశబ్ద పూరి
తనినదంబుల నగరాజులనుపు చుండ
భయసమాకీర్ణ దుర్భర పారియవిపి న
సీమ, గుండె జలదరింపుఁ జేయుచుండె.

కాలువెట్టిన నూదితూాల బాణౌఘంబు
లీదులాడును నెత్తుటేరులందు
ముక్కుజూపిన గాడుపుతురాయి పిట్టలు
చిందులాడు చెమట చినుకులందు
కన్నులెత్తిన భయంకరవన్యసత్త్వాలు
జూపట్టుచూాపు మంజూరులందు
పెదవులెత్తిన పొంచిపెంపొందు దావేచ్చ
విహరించు రసనంపు వీథులందు
ఎండగుఱ్ఱాల గడితంపు దండయాత్ర
తట్టు ముట్టాడి గుండెల దమకజేయ
వత్తులై సాక్కి పోలిసాబాలు కుంగి
వెడలు చుండిరి తల్లితోఁ బిల్లలపుడు.

నిప్పుల గాడ్పు పోతలకు నెట్టనత్యాగ మొసంగలేక బె
న్మ్రపుల బుగ్గిలో సమసిపోయెడి బిడ్డలకై శరణ్యపుం
జప్పర మొండు చూచుకొనఁ జాలకతల్లి విపత్సముద్రపుం
గప్పలిపొత్తు నంగురిసె గన్నుల వెచ్చని నీటిబిందువుల్.

వారి వరించి నిస్తులిత పౌరుషవాక్కుల సందడించి వెం
పారు స్వజాతి రక్షణ మహాప్రతిభా విలసత్పతాక ది
వ్యారుణరాగ కాంతులకు హారతులిచ్చుచు సంకటాల వి
స్తారత కుంజలింపక నిదానముగాఁ బయనించు నంతటన్.

ఇగురు జొంపంబుల నేపారుభుజియుంచి
గోలగోలగ బరిటీలగొట్టి
కొండనెత్తంబు లంగోరాడిధీ గొల్పి
మదజలస్నాన సంపదలఁదోగి
దంతాల సారించి ధారుణిం బెకలించి
చెలరేగి గరిడీల విలువఁజూపి
తొండముల్ నిగిడించి తులకించి ఋక్షవృ
క్షాలపై కెగసి కుస్తీలఁబట్టి
పాదతాడ నోద్ధూత ప్రభాప్రచండ
శోణమృత్తి కారుచి వినిదారిణమంబ
రాంతరమలమ ఘీంకార రవళితోడ
నేన్గుల బిడారు వారల కుదురుపడియె.

ఆయాటోప విజృంభణంబులకు నాయార్భాట ఘీంకారబా
ధాయూధప్రతి బంధకంబులకు యాతాయాత భీతాత్ములై
యాయాసంబునఁ దల్లిబిల్లలు పయోగార్తి ప్రవాహంబునన్
సాయంబేమియు లేక చెల్లచెదరై శంకించుచెళ్లెఁగిరో.

కాల విషభూత చిత్రము గానఁగలుఁగు
ప్రతిభ లెవ్వరు నిశ్చయ పరుపగలరు
నిముసము గతించునంతలో నిండి యుబుకు
తత్త్వముల మార్పదానికి తరముగాదు.

తల్లివియోగ మారుతము దాకుటఁ జిత్తము దత్తరించి మ
త్తిల్లి ప్రభూత బాధలకు దీలి వసంతకుమారి తమ్ముతో
నల్లన దుర్గమాటవుల యందు గమింప నుపక్రమించె చిం
తిల్లుచుఁ గష్టపుం దెరల దెప్పల దెబ్బకు నిగ్గజాలమిన్.

దారుణ పర్వతాగ్రముల దాపటశాద్వల సీమలందు సం
చారము జేయునన్య మృగసర్ప పరస్పర ఘోరభీకరా
కారరవంబులన్ వినుచు గాసిలి వేసట మూసఁగాగ్రిదు
ర్వారవిలంభ చిత్త పరివర్తనతోఁ బయనించునంతటన్.

అమితదాహ మొంది యాయాసమున జిక్కి
నడువ లేకఁ దారిఁ గడు తపించు
తమ్మునొక్క చెట్టు దట్టంపు నీడల
నిలిపి భగిని వెడలె నీటి కొఱకు.

విపరీతంబగు కాలవర్తన మహావిక్రాంత దుస్తంత్రపుం
దపనంబెంతయు లెక్కసేయక ప్రశాంతం బొంది సర్వస్వదు
ర్విపథంబుల్ బరమేశు చిత్తమనుచున్ వేసారి వేసారి యా
విపినాంతర్గత సీమనొక్క చెఱువున్ వీక్షించె మోదంబునన్.

పొందామరవుటిండ్లఁ భోగించుచలలయు
య్యాలలూగుచునుండు నంచపిండు
గండుచేపల మాంస ఖడంబులను మెక్కి
కేళిమై దిరుగు కొక్కెరల గుంపు
బుద్బుదాల బెడందు ముత్యాల గొడుగుల
నలరారు బుడుగు ముంతల చయంబు
కవుల కలంబుల కౌఁగిటఁ దులకించి
నెయ్యంబు లొలుకు డిండీరపంక్తి
సాంధ్యరాగంపుఁ గ్రీయెండ చప్పరముల
కల కలా రావమాధురీ గానమొలుకు
చిత్ర వైచిత్ర్య పక్షుల చేష్టలరసి
స్వర్గ సుఖభాగ్యమంచు విభ్రాంతిఁ జెందె.

చల్లని నీటితుంపురుల చంకలలో గిలిగింతలాడి సొం
పిల్ల గమించు గాడ్పు పసిబిడ్డ లొసంగు సుఖాల మల్లెపూ
జల్లుల కాన్కతో స్థిరవిశాలము దావహ చిత్తరూఢి సం
ధిల్లఁ జిగిర్చె మానసము దీమసమున్ బెను గద్దెనెక్కఁగన్.

ఒకకొంత తత్తటాక
ప్రకటిత సౌందర్య వైభవంబుల దనలో
నకలంకా నందంబున
చక చక వర్ణింపఁ దలఁపుసాగిన యంతన్.

ప్రకృతి రమా ప్రభావిమల భాగ్యపరంపర స్నిగ్ధరామణీ
యకముల సంగ్రహించి ప్రణయార్ధిక దుఃస్థితి పంకిలంబులో
తికమకలాడు పశ్చిమపు దిక్పతి మోహపురత్న సాధనీ
మ కీనుఁడు సాగిపోయె బహుమాన మొసంగి రమించు కోరికన్.

పొంచిన క్రొత్తచీఁకటుల పోకిరి కన్నెలకొప్పులందురా
ణించెడి జ్యోతిరింగణవి నిశ్చల దీప్తుల సాయమందితో
షించుచు రేపడంతి నగిషీపని దాపుడు చీరగట్టి సా
గించె మహాధికార బలకేతనమెత్తి జగంబునేలగన్.

ప్రాఁతబడి పోయినసత్కళా భాగ్యములను
గోలుపోయి తపించు భూగోళమెల్ల
చండ్రనిప్పులఁ జిమ్ము విస్తారభూత
ములహుటాహుటితోడ సంకలితమయ్యె.

దిక్కుదరి దోఁచకున్నయా దీనకన్య
హృదయ పద్మాన రేకెత్తి రేగుచుండు
వేఁడినిట్టూర్పు పవనముల్ విపినసీమ
వృక్షజాతంబులను గాల్చి వ్రేల్చుచుండె.

విధులువరియించి పొదిగింటఁ బెట్టుకొనెడి
తటిని బొదలడ్డమైనను దప్పనగునె?
తన నసీబున దైవంబు దప్పదనుచు
దీర్చిన ఘనాక్షరములె సిద్ధించుఁ గడకు.

ఆ వసంత కుమారి మొఱాలకించి
వలయు సాయంబు లొనఁగూర్చు వారు లేక
తామరపుటాకు దొన్నె నుదకముగొనుచు
తమ్మికడకేగు చుండె సత్వరపు నడల.

విచ్చివిచ్చని సన్నవిరజాజిపూవుల
వలపుదెమ్మెరల ప్రభాతమహిమ
సంతానకుసుమంపు సౌధాల విహరించు
రక్తాభరాట్సతీ రభస పటిమ
మురిపంపుఁ జలువపందిరులల్లి తచ్ఛాయఁ
గ్రీడించు నేలా సఖీజనంబు
కప్రింపుటనటుల కాండ కాండములందు
బరువెత్తు సజ్జికపసదనంబు.
గలిఁగి యానంద డోలలకమ్మ కూన
రాగముల నగాసుగ బాడుంకర కాల
పక్షిదంపతి జిగిపరువంబుతోడ
గూడికొమరారు నొకవింత కోనఁగనియె.

కనిసంతోషము తన్మయత్వము వితర్కప్రాభవోపేత భా
వనవైదూర్యవిమాన యానమున తత్ప్రక్లాంతదేహంబు చ
ల్లసిఖండామృతమై వినూతనపు టుల్లాసంబు దీపింపఁగా
జన యత్నించెను కోనసుందరత గాంచన్ భీతి రాపాడగన్.

జుజురుం బూవ్రులమేలు పందిరులలో జ్యోతిష్మతీ దీపపున్
మజసింగారము లల్లిబిల్లిగను సంభావించి యందందు న
క్కజపుం జిత్రి విచిత్రిముల్ గుముగులైగన్పింప స్వర్లోకమా
నిజమా యియ్యది యంచు సందియము లెన్నేగల్గెనప్పట్టునన్.

ఒక వంకస్ఫటిక మహోజ్జ్వల వేదికా
సింహ పీఠాలు భాసిల్లుచుండు
ఒకచాయ నవరత్న ముకురవిద్యుద్దీప
కళికా వితానంబు కాంతులొలుకు
ఒక చెంత నాజూకు లొలుకు నెఱ్ఱని పట్టు
జికిలి తివాసీలు చీకిలించు
ఒకయోర నునుగాడుపు కుమారుల పసందు
వీణా నినాదముల్ వెలయుచుండు
ఒక్కయెడ దోచుచంద్రకాంతోపల ప్ర
భావితానంబు నేత్రపర్వంబు సేయ
తన్మయత్వము సెంది నిదానముగను
సాగెనట కొంత యువలి ప్రసక్తి నరయ.

చెమ్మటముత్యాల జిగిరించి దీర్చిన
కుదురైన భావాల గుస్తరించి
చిటికలో ధారుణీ చిత్రాల గ్రహియించి
తెలివి సూదంటు రాతికి దగిల్చి

అలరు పాత్రౌచిత్యముల దృష్టి దప్పని
కుమ్మర సారెపైఁ గొఱంత లేరి
వలపులు మొలిపించు నులిమొనఁ బరువెత్తు
సిసలైన నగిషీల సేకరించి
శిల్పి కారుల కలమున సిద్ధిఁ జెంది
ప్రీతిఁ దనరారు వరశిలా విగ్రహముల
గాంచి యద్భుతంబైన తర్కంబుతోడ
దిగులుపడఁ జొచ్చె వ్యసనంబు దిటవుపడఁగ.

కాఁబోలితడు వీరకావ్యాలు గర్భమం
దలరారు బాలచంద్రాధిపుండు
కాఁబోలితఁడు తెల్గు కత్తికి పౌరుష
రసము ద్రాపిన కృష్ణరాయ విభుఁడు
కాఁబోలితఁడు కీర్తి కాంతల సౌధాలఁ
జిందులాడిన శివాజీప్రభుండు
కాఁబోలితఁడు దేశకళ్యాణములకునై
తనువు నర్పించు ప్రతాపసింహుఁ
డితడె యోర్గంటి సామ్రాజ్య మేకచక్ర
ముగను బాలించి వైరుల మొండెములను
కంచు బురుజులమీఁదఁ గట్టించి మించి
తేజరిల్లిన ఘనకాకతీయ నృపుఁడు.

తనవిజ్ఞాన మరంద బిందువులమధ్యఁ దాండవంబాడుచ
ల్లనిప్రేమ ప్రసన్నైక గంధముల లీలావజ్ర సౌధాలవా
సినిగోసంగుల రక్షకై యిడిన కాశీనాధ నాగేశ్వరా
యని బింబంబిది యాజుమీ! సుగుణచిహ్న శ్రేణి గన్పట్టెడిఁ.

శత్రుల బావిలోపల విగాహితమై గడితంపు రాజ్యసం
పత్తుల కాలవాహినుల బాకులకుంబలి యిచ్చి శీవితో
బెత్తుగడించి స్వర్గసుఖ వీచికలన్ దనరారు రెడ్డి భూ
భృత్తులు వీరెయంచు దలఁపింతును గీరితి సంస్మరించుచున్.

దీవ్యదఖండ భావముల దీప్తుల రంగుల సొంపునింపుచున్
గావ్యనిశాంత భిత్తికల కల్పిత చిత్రవిచిత్ర పాత్రలన్
భావ్యముగా రచించి ప్రతిభన్ జగమం దలరారు చుండు నా
భవ్య కవిత్రయాది బుధవర్యుల చొక్కపు విగ్రహాలివే.

అతడు వేమనయోగియని యనుకొందును
దివ్యతత్త్వాల బోధించినాఁడు
అతడు నేసుక్రీస్తుఁ డనుకొందుఁ బరులకై
సిలువపై రక్తంబు జిందినాఁడు
అతడు బుద్ధుండంచు ననుకొందు గడునహిం
సాధర్మ సూక్తుల జల్లినాఁడు
అతడువివేకా నందుఁడను కొందు సీమలో
భరతఖండఖ్యాతి నెఱపినాఁడు

అతఁడు రామకృష్ణ పరమహంసాగ్రగణ్యుఁ
డితఁడు ప్రథిత విద్యారణ్యుఁడే నిజంబు
భక్తులగు వీరిపాదాల పరిచరించు
భాగ్యము లభించె జన్మంబు భద్రమయ్యె.

పాటియై తగువపు ప్రాభవంబున దొడ్డ
కళ లుట్టిపడఁగ రంజిలు బుధుండు
పరదుర్లభ సమగ్రభాగ్య రేఖలెసంగు
కనుదామరల నొప్పు ఘనగుణుండు
క్షితినెల్లఁ ద్రుటిని వశీకృతిఁ గావించు
వదనగాంభీర్యంబు వరలుప్రోడ
హారికి నగ్బరుకట్లు నందంబు బెంపొందు
పుట్టుమచ్చ గలుఁగు పుణ్యమూర్తి
మాటమాటకు గొండంత పాటివిలువ
గలుఁగువక్తల "గండర గండబిరుదు"
కట్టమంచి వంశాబ్ధిరాకా విధుండు
రామలింగయరెడ్డి విగ్రహముగాదె?

అస్పృశ్యతా మృత్యు వాస్యంబునను జిక్కు
స్వజనుల యాతనల్ సైపఁజాల!
అంతకుమూలమౌ నగ్రవర్ణులు దయా
పరులు! వారలఁ దప్పు పట్టఁజాల!

నెన్ని కల్పముల కే నీ విషాద సమస్య
దృష్టిమైఁ దీఱు నంచెంచఁజాల!
నలువది కోట్లు జనమ్ముఁ గాదని పాల
కులు యుద్ధరింత్రిని తలఁపఁజాల!
ననుచు హృదయమ్ము పచ్చిపుండై వగర్చి
చేయి చెక్కిటనిడి కురిచీని వ్రాలు
సుకవిశేఖర బిరుదుండు జోసపుకవి
చంద్రు విగ్రహ మెదుర సాక్షాత్కరించు.

ప్రబల భక్తి కర్పూర నీరాజనముల
నర్పణ మొనర్చి కన్నీట నలవటించి
వారి గుణముల ముదమార బ్రస్తుతించి
చెంగటను నొక్కమాని పతంగుఁ జూచె.

చూచుచు సమీపమున కేగి సొఱగి యొరఁగి
దండములు వెట్టి యక్కోన దద్దరిల్ల
పెద్దపెట్టున నేడ్చె నాపేద కన్నె
ముఖము నవలోకనముజేసి మునివరుండు.

"అబలా! యెవ్వరిదాన వీవు కతమేమైయుండు నేకాకివై
బ్రబలారణ్య నదీనదాది భయదప్రాంతంబులన్ దాటి యీ
గుబురుంగోనకు జేరవచ్చుటకు? నీకుం జుట్ట పక్కాలు లే
ర? బిడెంబున్ విడి జెప్పవమ్మ" యని పల్కన్ వేఁడి
నిట్టూర్పుతో.

వచ్చి: నెత్తురు తిండి భక్షించి పరునింట
దాస్యబంధాలలోఁ దాండవించి
వల్లకాడు కడాని వజ్రాల పందిళ్ళఁ
గోటవి దయ్యాలతో గొలువుఁదీఱి
కూడు గుడ్డయు లేక కొంప నీడయు లేక
పెద్దమ్మ పాముగింట ముద్దులాడి
అండ యనుపు లేని కొండకోనలయందుఁ
గన్నీటి పగఱతో గదనమాడి
మాతృదేశాభ్యుదయ గీత మాలికలను
భక్తి వీణా నినాదాన బాడుకొంచు
ప్రీతి యన్నిటను బహిష్కరింపఁబడిన
పంచమ కులాన బుట్టిన బాలనాడు.

కులము సముద్ధరింపఁగల గోరిక నాజనకుండు శివి మై
కొలఁది దినాల క్రింద నెటకో జనె నంతట నాదు తల్లి వ్యా
కులపడి మమ్ము వెంటఁగొని గొందలమందుచు దుర్గమాటవీ
స్థలుల గమించుచుండు నెడ సంకట మొక్కటి తారసిల్లగన్.

ఆదురంత విప్లవపు టాయాసకతన
ప్రబలతర వియోగంబు సంప్రాప్తమగుట
తల్లి కొకదారి మాకొక దారి యబ్బె
భావిజీవిత మేరీతి వరలఁగలదొ?

అని వచియించి సొమ్మసిలి సంత సె మానికి గుండెనీరమై
వనరుచుఁ జెంత కేఁగి పలుభంగుల శాంతి సపర్యలన్ బాన
ర్చిన యొక కొంత నిబ్బరము జెందను బిడ్డకు గోస్తనీ ఫలా
లను గొనియిచ్చి క్షుత్తును బలాయన మొందఁగఁ జేసె ప్రేముడిన్.

దిగులు గణింపఁ బోకు సుమతీ ! పరమార్థము వెల్లడించెదన్
తెఁగువయుఁ త్యాగమున్ బ్రబల తేజము గల్గి రవంత యేనియున్
బెగడక యేనరుండు పృథివీస్థలియందు బరాక్రమించునో
బొగడికతో నతండె బహుభోగము లందును శాశ్వతంబుగన్.

తల్లి గర్భమునుండి తరలిన తొలిపూట
జన్మ మెవరొసంగి సాకినారొ ?
కన్నుఁ దెరలఁ జిమ్మి గదలు చూడ్కులకు స్వా
గతమిడి యెవ్వారు గాచినారొ ?
క్షుత్పిపాసల బాధ కొఱకు చెమ్మటలోడ్చి
ప్రేమించి యెవరు దీవించినారొ?
బొమ్మరిండుల యందు బుజ్జియాటల నాడ
నేర్పించి యెవరు మన్నించినారొ?
అతిదయావంతమై యేడ్పునట్టి నీదు
కులము కొఱకు ప్రతిక్రియ గ్రుమ్మరింప
వలదె? కర్తవ్య శేషంబు బాకి లేదె?
ప్రీతిఁ దనువుతోఁ బ్రాణమర్పింపఁ దగదె?

చే వెంట నడువంగ జిన్ననాఁటను నేర్చి
రక్షించి యెవడు ధైర్యం బొసంగె
ప్రబల పరిశ్రమా ఫలితంబుఁ దినఁబెట్టి
చేయెత్తి యెవ్వఁ డాశీర్వదించె
కఠిన బాధల నెత్తుగౌఁగింటఁ బ్రేమించి
కులికించి యెవడు బూగుత్తులొసఁగె
శీతా తపాదుల సిలుగు దొంతర లందు
బోషించి యెవడు ప్రబోధ మొసఁగె
ఉదిత మెఱిఁగించి భావంపు టుగ్గుదాపి
తనరు కోమల హృదయాద్భుత స్వరూప
ముల వెలింగించి నట్టి నీ కులమహాప
కారిని దలంపవా యేమి భారమనక.

అరయ నిరంతర జ్వలితమై తగు దుఃఖపు టగ్నియందు దు
ర్భరభయ కీర్ణమైన రణరంగము నందు స్వకీయు లెందరో
నిరశన దీక్షతోఁ గనుల నీరులురాల్చి తపించు చుండఁగా
పిరికి తనాననీ వనుల బేరము బట్టుట న్యాయమే సుతా.

నీచ జనులందు దనరారు నిందలజ్జ
ప్రేమతత్త్వ రహస్యాది ప్రేరణములు
నీకు పరిచితమై యున్న నీకులంబు
లెట్లు భావ్యభివృద్ధితో నింపు గులుకు.

పెనఁగులాడు స్వార్థత్యాగ పీడవీడి
ప్రేమ శీతామృతంబును విరియఁజిమ్మి
నీ కులంబు వెలార్చు కన్నీటి మంచు
దెరలఁ దొలగింపఁ గోరు ముత్తేజమొంది.

సద్గుణ సాహస సత్య శూరత, శాంతి
పౌరుష ప్రతిభా ప్రభావమహిమ
పాలనక్షమతా విశాల భావస్ఫూర్తి
ప్రీతి కారుణ్య గంభీరపరత
శుచితా మనస్వితా సూక్ష్మమేధామనో
నిర్భయతా భక్తి నీతిపటిమ
వినయతోదారత విశదలోకోత్తర
ప్రభుతా మహోన్నత ప్రాభవాది
గుణగణములఁ బ్రభుడు నీకుకోరి యొసఁగి
పరులకార్యాల కుపయోగ పడుపుమన్న
శాసనముదప్పి నావు! సంశయము జెంది
అందు కాజన్మ మెత్తుట వ్యర్థముగను.

అట్టి విశ్వాస ఘాతుకమైన కార్య
జాలముల జేయుప్రభుఁడు విచారపడడె?
నీ చరిత్రకు జయము సంధిల్ల గలదె?
శుభము లేరీతి వరియించి సొబగుగూర్చు.

స్వీయకులజులు సతము విశేషదుఃఖ
సాగరాంతర మగ్నులై శక్తి లేక
నలిగి త్రాహి త్రాహి యటంచు నార్తినొంది
యడలుచున్నారు శరణభిక్షార్థులగుచు.

ఏనిష్ఠురుని మీఁద నెంతేని కారుణ్య
    తైలంపు టారతిఁ దనిపి నావె?
ఏదరిద్రుని మీఁద నేని దయార్ద్రస
    త్కుసుమ వర్షంబుల గురిసి నావె?
ఏయభాగ్యుని మీఁద నేని కన్నీటి ప
    న్నీటి దీవనల మన్నించి నావె!
ఏపేదవాండ్రపైనేని నింపెసలార
    ప్రేమగంధంబు గుప్పించి నావె!
వీనులెపుడైన వినియెనా! పేదమొఱలు!
శాంతిసమకూర్చెనా నీదు సదుపదేశ
చంద్రికాజ్యోతి నిస్తుల శాసనంబు
కరుణగీతాలు శ్రుతి జిహ్వకను నటింప.

ఈ ప్రపంచంబు మర్త్యుల కెల్లముఖ్య
మగుపరీక్షా స్థలంబిలను గనబడెడి
దుఃఖపుం బ్రశ్నల మితంబు దొరలుచుండు
బుద్ధివైకల్య మెంతేని పోతరింప

కాని స్వాత్వ తేజోమయ జ్ఞాననిధులు!
ఘనులు వీనిని గుర్తింపఁ గలిఁగి యవిర
ళసహజోజ్జ్వల మేధాబలాన పరీక్ష
ములను సాధించి జయమును బొందగలరు?

ఇదియే శాశ్వత కీర్తిదాయకమునై యేపారు దేవత్వ భా
స్వదఖండాది ఫలప్రదంబులను నాపాదించి కళ్యాణసం
పద దిగ్దేశపు సీమలందునిడి సమ్యక్ప్రీతిఁగల్పింపఁగా
బదిలంబై గనుపట్టు, దీనికిసమానంబెందు లేదిద్దరన్

స్వార్థతంత్రంబులెడ బుద్ధి సాగనీక
సమయభాగ్యంబు వృథఁబుచ్చ జాగు జేసి
లోకకళ్యాణ దాయివినై కడింది
జీవనముచేయు శక్తి బుంజీభవించి.

దుఃఖకాండములందు దొడ్డయిల్లాలివై
వ్యాధులందున వెజ్జురాలవగుచు!
ఘోరవిపత్తుల గొమరొప్ప జెలివౌచు
దీనతకాశ్రయ దీపమవయి!
అతి నిరాశా నదమం దోడవును నయి
శోకాదిదశలందు జ్యోతివగుచు!
బొరలుకష్టాలలో బ్రోయాలివై సంది
యంబుల దృఢనిశ్చయంబుగలిఁగి

భయము నంద చంచల ధైర్య భావము గొని
జనిత విశ్వాస కర్మల సరకు గొనుచు
ధ్యాన భాషణ శ్రవణము లందుఁ గడగి
వాస మొనరింపఁ గావలె బాలనీవు.

జీవనరణము నందు సుశ్రీవహించి
విజయ వంతురాలవగుచు, వేడ్క నత్య
శాంత దుఃఖ విశృంఖల క్రాంతియందు
పాసనకు బూని నిష్ఠతోఁ బ్రబలు మబల.

వసుధనీయాత్మశక్తులపై నితాంత
నిశ్చయుంబు ప్రసాదించి నిష్కళంక
హృదయ పుష్పంబు విప్పి పరిమళింప
జేసి జాగ్రత్తగ మెలంగి వాసిఁ గాంచు.

అంధ కారంబునందు శశాంకు వోలె
భయము నందున ధ్రువతార భంగిరాణ
మెలగి పరదుఃఖముల బాప గలిగిశ్లాఘ
నీయమగు చరితలకు తావీయ వలయు.

ప్రబలు నీ నామమేకైక భావశుద్ధి
తో స్తుతించుచు మేలు కొందురు ముదమున
నపుడు కర్తవ్య శేషంబు లన్ని కుదుటఁ
బడును నిలుచు సత్కీర్తి సర్వత్ర నిజము.

న్యాయ సంస్థాపనార్థ మనారతంబు
ప్రాణముల బోవు నంతకుఁ బట్టు దలను
వదలగా లేక ధీరులు ప్రతిభఁ జాటి
చెలఁగి దిక్కుల వణకింపఁ జేయుచుండ్రు.

సుకము ప్రాప్తించుటకు దుఃఖమొకట కార్య
కారియై చెలరేగి వికాసముగను
పూని సద్గుణాది వరాల కాన్కలనిపి
సంతసము గూర్చు నుత్తమ స్థానమొసగి.

తీవ్రపరితాప దైన్యగీతికలరవము
లెక్కడెక్కడ వినెదవో యక్కజముగ
అక్కడకు నెల్ల జని నిర్భయతను జాటి
యాప్తులను బ్రోవవమ్మ ముందంజ వైచి.

కుచ్చితులు నీచులుత్తమ కులము వార
లతికురూపులు సుందరు లాదియైన
వారిపై ప్రేమ శాసనభావ భాగ్య
మహిమ సమమేగదా ? యసామాన్య భంగి.

ప్రకృతి వైచిత్ర్య సౌందర్య భావకళల
చింతనము జేయు కవిరీతి, స్వాంతమునకు
నిముసమెడవోని గట్టి పూనికను బట్టి
శ్రమలరాపిడి దీర్చు మాజంకుపీడ.

భీషణ భ్రమమునఁబడి ప్రేలువార
లీయనంత ప్రపంచంబు మాయయండ్రు !
కాని యదివట్టి కల్ల ! జగన్నియంత
యిష్టమున గల్గె నీవిశ్వ సృష్టి యెల్ల.

గమిసి పరికింప నిదియొక కర్మభూమి
కుమిలి మోసంబులను జిక్కుకొనుట ; యొకట
పరమ కర్మచ్యుతులగుచు భంగపడుట
గలుఁగు ; మానవ జీవిత క్రమమునందు.

ఒక యనంతశక్తి తన మహోచ్ఛ్రితమెయి
జనన పాలన లయముల సలుప గడఁగి
భూమిని భ్రమింపఁజేయుచుఁ బోతరించి
భయము గల్పించుచున్నది పరికరింప.

తతమహా శూన్యమును జీల్చి దారుణంపుఁ
గేతువును బయల్పఱచిన క్లిష్టతమున
సుందర సుధార సాబ్ధులానంద మొలికి
భంగ సంఘాలతోఁడ నుప్పొంగ గలిఁగె.

అమ్మహాశక్తిని గురించి యహరహంబు
కర్మమే యాచరింపంగఁ గడఁగవలయు!
ప్రగతులన్నియు దాననే బయలుదేఱె
నియమితములయ్యె బహుభంగి నిక్కవముగ.

అట్టిశక్తి పరిభావంబునందు మనుజఁ
డెంత? పరమాణువు! తదర్ధమెఱఁగి జ్ఞాన
సిద్ధితో వీరులకొలుపు జేయుమాత్మ
కులము రక్షింప వజ్రాలకుండె నొడ్డి.

ఏ కులము జనన మిచ్చి యాడించి పా
లించినిను ముదాన బెంచుకొనెనో?
ఏ గడ్డ స్వాగతం బిచ్చి వీర కథల
బద్దెంబులఁ బఠింప దిద్దుకొనెనో?
ఏ యనారోగ్యంపు టెంతికౌఁగింటిలో
జీవిత శేషంబు చిక్కుబడెనో?
ఏదేశ పవనంబు లిగురెత్తిజ్ఞాన పు
ష్పబహూకృతులతోడసాకు కొనెనో!
అట్టి నీకులరక్షణ కైసమస్త
శక్తు లుపయోగపఱచుట సంప్రదాయ
మగును, ఋణవిముక్తియు గల్గు ఘనయశంబు
శాశ్వతస్థాయి యగుచు నీజగము నిండు.

నీ శాసనంబులు నిఖిలదిక్కుల యందు
జయ జయ ధ్వానముల్ సలుపుగాత!
నీ విక్రమస్థిరనీతి కిం జల్కముల్
లేఁబ్రాయమున గుబాళించు గాత!

నీ మేటిభోగట్ట నిక్కంపు టసమును
మొలిపించి పలపించి కులుకు గాత!
నీ కంటుమెడజుట్టు నీచంపు చట్టముల్
పూర్తిగా నశియించి పోవుగాత!
భరత ఖండంబును స్థిరభక్తి నీవు
సింహపీఠికపై నధిష్ఠించి దెలుపు
నీయఖిల శాసనముల మన్నించి యాల
కించి సేసఁబ్రాలను గురియించుగాత!

అని దీవించిన మౌనివర్యు భువనాహ్లాద ప్రబోధంబులన్
వినియుత్తే జపరాక్రమాదులుబుకన్ వీడ్కోలునుంబొంది త
మ్మునిదాహేచ్ఛను బాపియాత్మకులమున్ బ్రోవంగ నూహించిద
బ్బునమున్యాశ్రమమున్ గమించెఁ బ్రమదంబుల్ జుట్టి రేకెత్తగన్

ప్రాకటకార్యభారములపై మనసుంచి యనాథబాల పెం
జీకటి యాటపాక తెఱఁజీల్చి నిసర్గ పరాక్రమంబుచే
ఢీకొనితమ్ము తావుకుగడించి ప్రియా సలతోడ నీరమున్
జేకొనిపోయెఁ నాతడట జిక్కకయుండుట తత్తరించుచున్

తిమ్మఁడను పేరనొప్పారు తమ్ముకొరకు
గొంతురాపిడి జెందవ్యాకులత తోడ
పెద్దపెట్టున నేడ్చుచు బిలిచి బిలిచి
వాని వెదకుచు నడవులు వట్టిపోయె.

సోదరి యెట్టులో జనియె శోకవిఘూర్ణిత మానసంబుచే
గాదిలితంబు రాజపురిక్ష్మాపతియై తగురామకృష్ణు స
త్పాదము లాశ్రయించి పరిపక్వ వినమ్రత బూజచేయు సం
సాధనతోడ విద్యగఱపంగను బూనె తదేక దీక్షతో.

తృతీయాశ్వాసము

నాఁడు వియోగ ఘోరకదనాన రచించిన దుఃఖగీతులం
బాడుచుఁ బెట్టుగాయిడి ప్రభంజన బాధల కోర్వలేక త
చ్చాడుచుఁ బల్లెపల్లియల సందుల గొందులఁ బాఱఁజూచుచ
ల్లాడిన ముద్దుబిడ్డల విలాసపుజాడలఁ దల్లిగానమిన్.

కనబడు వారినందఱి నెగాదిగఁజూచి వినమ్రశాంతి భా
వన బహుమానమిచ్చి కనువంకల దైన్యము జిందువాఱఁగా
వనులవియోగమై శ్రమలపాలగు బిడ్డల నొక్కఁడైననుం
గనబడిరాయటంచడుగు గాళ్లకు మ్రొక్కును జాలిపుట్టఁగన్.

మెదుకు రవంత యేని దినమెచ్చదు నిద్దుర కన్ను దమ్ములం
గుఱురక సౌఖ్యపుంగొలువుకూటము సేయను బాపదోయి బెన్
బదవలజెంది మొత్తుకొను, స్వాంతమునం దిగులెత్తి పెంపుశో
నెదుగుస్వకీయ సంస్కృతి విహీనపుమార్పులు వన్నెఁబెట్టుచున్

ఆపె ప్రశాంతమైన వదనాంచలసీమల విస్ఫురించు సం
తాప నికృష్ట దుర్భరకథా పరివర్తన వీతిహోత్రు జ్వా
లాపటిమ ప్రభావ వికలత్వశిలీముఖ ధాళధళ్యముల్
వ్యాపకమయ్యె సృష్టి మరియాదకు భంగము చెంగలింపగన్.

క్రమ్మిన కష్టమేఘములు గార్చు కవోష్ణపు టశ్రుతోయబృం
దమ్ములు వాకలైజలధి నాయకు విర్ణయభాగధేయ మా
ర్గమ్ముల వ్రిక్కలించి నిజగర్వపరాక్రమ శౌర్యగాథ భా
గ్యమ్ముల వెల్లడించెఁ గలకాలము నావెడు సంస్మరింపఁగన్.

తిరమై మిక్కుటమై చలించు తన పుత్రీ పుత్ర సంతాన దు
ర్భర నిస్తంద్రి వియోగ తాపభరసంప్రాప్తంబు దైన్యంబుతో
వివరింపం దొరకొన్న కారణకథా విక్షోభపుష్కంధముం
గరుణాసాంద్రుల మానసాబ్జముల వీకన్ జీల్చె నొక్కుమ్మడిన్.

పరుగుగాడ్పుపటాణి స్వారిపైఁ బుత్తెంచు
తలపుఁడింభకుల సంధానపఱచి
పరువంపుఁగిరణాల భటులతో బుత్తెంచు
దృష్టివాగురుల సంతుష్టిపఱచి
ప్రబలహృదయ శోక పరకీయుతో బంపు
నశ్రుదకపుజాబు ననువుపఱచి
గడియతీరిక లేని కరుణఁతో బంపించు
నంగలారుపు గాన్కలమర జేసి
అరయగా నెంతబిడ్డల, నరయ లేని
యీ కథావిధానంబు సహేతుకముగ
కానబడనట్టి మగనికై గాకితోడ
కదురయమ్మన గన్నిటి కబురునంపె

వాఁగుల వంకలన్ గిరుల వన్యలలో బరికించి దుఃఖపుం
గౌఁగిట బుత్రలబ్ధి ధనకాంక్ష వరాల సరాల గోరుచు
న్నోగిరమెట్టిదో యెఱుగకుండ తపంబుల రాటపాకులో
మూఁగి చికాకుముండ్ల పాదపొత్తున దాపము వెల్లడించెడిన్.

అట్టిటుదొంగిచూచి దనయాదనయాయని దేవులాడుచుం
బెట్టునగొంతురాయగనుబిల్చును, గుండెలుగ్రుద్దుకొంచు నిం
కెట్టునఁగాంతు నేదరుల నీవసుధాస్థలియంచు స్వర్గసా
మ్రాట్టుని వైపరీత్యగుణ మర్మవిభేదము జింత జేసెడిన్.

తిరిగితిరిగి కడకుతిప్పల నెన్నియో
కుడిచి వగలబొంది కూఁతుఁగొడుకుఁ
గాన లేక, దిగులుకడలిలోఁగన్నీటిఁ
దెప్పలందు మునిఁగి తేలుచుండె.

దినములు గొన్ని దాటి చనుదెంచె, సరాసరిపుత్రశోకపున్
వ్వనధితరంగ ఫేనరవపంక్తులదాటి యొకింతతగ్గి సాం
త్వనము పరిమళించె, దినబత్తెముకోసము సంతపించుచున్
బనుకులఁజూడయత్నముల బన్నఁదలంచెను నంతటంతటన్.

అంటులుగట్టి రేగు కురులందలి చింపిరి తుట్టెగుళ్లలోఁ
దుంటరి పేలదండు తులదూఁగుచు నెత్తురు తేనెద్రావుచున్
గెంటసలాడుచు న్నరుజు కేకల స్తోత్రవిపంచి నాదపున్
గంటవిహాయసంబున షికారుల జేయును నిర్భయంబునన్.

కడుపుఁజూపించును గన్నీరురాల్చును
బేరముగానొకముద్దఁ బెట్టుఁడనును
ఇంటింటకరుదెంచు నేడ్చును క్షుద్బాధ
మాన్పుడంచును బతిమాలుచుండు
ఛీ! పొమ్మటంచును చీదరించుకొనిన
గోజాతిముంగింట గొణుగుచుండు
నేఁటికి మూన్నాళ్లు నీరమన్నము లేని
పాపలసాదకొంత బాపుఁడనును
కర్మసంచితమున గలిగినకష్టాల
జడలదయ్యమునకు జలదరించి
వెక్కి వెక్కియేడ్చు గుక్కలుమ్రింగును
పిల్లదండుతోడ వల్లపడక

కట్టుచప్పుడుసాయాన కబళమునకు
దిరుగుప్రతిరాత్రియును గొంగుదేవురించి
గవిసిపసిబట్టి కుక్కలు క్రాండ్రుక్రాండ్రు
మనుచు బైకి లంఘించు గోపాగ్నిగురిసి.

పాపమునిమ్మ కష్టముల భారముగాఁచగలేనిదాట, దీ
నాపరతంత్రుఁడాప్తుఁ డొకచాలిననెమ్మది రైతుబిడ్డతా
నా పెనుజేరదీసి దినదన్నము బెట్టుచు గొడ్లకాపుకై
ప్రాపకమిచ్చె, జాలిపడి బాలురతోఁ దనయింట నుండఁగన్.

కానియాతని యర్ధాంగి కఠినహృదయ
కడఁగి యెంగిలిచేతిలోఁ గాకినైన
తరిమియెఱుఁగదు తనజీవితంబునందు
చూపుఁజూచిన నెత్తురుఁ గాన గురియు!

వేగురుజుక్క పొడిచిఁ గనుపించినతోడనె నిద్రలేచి యెంతే గృహకృత్య జాలములనెల్ల నిమేషము వారగాని యే జాగును గానిలేక కొనసాగఁగఁ జేయును రైతురాణిచే నాగడిపేదరాలు వినయంబున బొందెను శాసనంబులన్.

విస్తృతంబైన బానిస వృత్తి రాక్ష
సీ కరాళ నిశాత నిస్సీమ దంత
యుగ్మపు ఘరట్టముల మధ్య నుక్కివమున
జిక్కికొని నిమ్మ తబ్బిబ్బు జెందసాగె.

కొక్కొరోకోయటంచును గోళ్ళు కూయ
కయ మునుపు, బొడ్డు గొండల గద్దెపైని
దీప్తి జెన్నారుచును, బ్రాక్సతీవియోగ
దుఃఖ్సితు లినుఁడందక తుళ్ళి తూఁగుపరికి.

కసవుల నూడ్చి యూడ్చి పరగడ్పునఁ గోఁతకొ? మేతకో యెటో విసువక యేగివేళకు నివేశము, జేరును భిస్సటాన్నమున్ మెసవును గొడ్డదోలుకొని మేపుటకై పొలిమేరభూమికిన్ విసువులతో గమించును గణింపఁగ రాని భయంబు పెంపునన్

అలసటతోడ మాపుకడలందున నింటికిజేరవచ్చి ని
స్తుల పరితాప భారములతో నెలుగెత్తియు నేడ్చుచున్న బి
డ్డల కడుబుజ్జగించుచు హుటాహుటి దూకెడిస్వామిపత్నియా
జ్ఞల నెఱవేర్చు కష్టమును శంక రవంతయు నంకిలింపకన్

అది యస్పృశ్యలస్త్రీ, కులీనులకు దయ్యంబౌచుఁ గన్పట్టు స
మ్మద భాగ్యాధిక సామరస్యమట కేమాత్రంబు రానీక మూ
ర్ఖదవాగ్నిన్ వెలివాడలో బుధుల శిక్షాశాసనం బంది పె
ద్దది యైనట్టిది, మేల దెట్టుగలుఁగున్ దమ్మారి సంస్థాస్థలిన్

దినకృత్యంబులలో వృథావ్యవధి సుంతే గల్గినన్నైన చె
ప్పునదండించును, నోగిరంబిడదు, నిష్పల్ గ్రక్కు కోపాగ్నిగుం
భనచే మాడ్చును, బండ్లనూరి దురభిప్రాయంబు లెన్నేని క
ల్పనముం జేయును, రోషభాషలను నాలంబించు గర్వంబుతో.

నిమ్మ నిమ్మను నుండి రక్తమ్ము లుబికి
చిత్తజల్లులకై వడి జిందుచున్న
గడియ తీరిక లేని చీకాకు తోడ
పశువులను మేప వనులకు బఱచుచుండు!

కాననసీమలందు వడగాడుపు దండు పరాక్రమించి భూ
మీ నవఖండ లాద్యఖిల మేదురవస్తు చయంబులెల్ల స్వా
ధీనము జేసి మించి విత దిస్ఫ్రిత ఘర్మజలాధికప
ధీనములోనగల్పుకొనె దీవ్యదఖండ జయాంకశోభలన్

మండుదవాగ్ని లోనబడి మాడితపించెడి బాలబాలికా
మండలమార్త నాదముల మ్రగ్గుచు రేగెడి ఘోరతాపపుఁ
గుండములో గుబాలుమని కూలుచు నాల్కలుచాచిచాచిబ్ర
హ్మాండ విదాహ దుఃఖవశమై దురపిల్లుచునుండె నెంతయో.

గేదెలమూక లట్టిటులఁ గ్రొళ్ళుఱుకుఁ మిడిచెంగనాలతో
ఖాదము మేయ, వెంటబడిగాచనుఁ నిష్క్రమించు పాపమా
నేదల లొక్కటై నిలువనేరక తల్లిని వెంబడింపఁగా
బోదురు, కంటకావృతసముద్ధతకుంజము నిర్గమించుచున్.

పశువులనాపలేక నొకవంకసరాసరి, వెంటనంటు త
చ్ఛిశువుల నార్తనాదముల ఛిద్రపరంపర నాలకింపఁగా
విసువు జనించి రెంటఁబడి విశ్లదకర్దమ కూపరాశిలో
వసువుల నప్పగించుటకునై తలయొగ్గెను గుండెనీరమై.

ఆకలియాఁచునున్నదనియట్టిటు, నొక్కఁడు బర్వులెత్తుచు
న్గేకలువెట్టు నింకొకడు నీగముదెమ్మని బైటకొంగు నుం
బీకును; పోదమింటికని బిట్టుగలాగుచు నొక్కకుఱ్ఱడ
ఱ్ఱాఁకలువెట్టు! నిట్టిస్థితి యుండఁ సవిత్రియెట్టు లుండునో.

చండ్రనిప్పులు గురియించు స్వామిపత్ని
చండశాసనోద్దండ నిశ్శ్వాసమునకు
దిశలు వేసారి వత్తులై తెలివిదప్పి
యశ్రుపూరిత సందేశమంపుకొనియె.

గాడుపుశాత్రవుల్ గబళించునొకసారి
క్రొంగ్రొత్త నెత్తుటికూడు మెసవ
ఉడుకు దుమ్ముల సెజ్జబడఁగుంజునొకసారి
చిక్కనచియ్యల వ్రక్కలింప
సూర్యాతపంబులు సుక్కించునొకసారి
మలినదేహములు చెమ్మటలుబట్ట
పంచభూతంబులు పైఁబడునొకసారి
తమతమభాగముల్ దాగ్రహింప
ఒకటసింహశార్దూలాది ప్రకటకలుష
సత్త్వసంఘాతభయదగర్జారవముల
వినుచుతబ్బిబ్బుఁజెందుచు భీతిజెందు
బిడ్డలకుధైర్యగాథ విపులపఱచు.

పొద్దుకడలందు నిలుజేరు, రోషగించి
గృహిణిశాసించు సర్వసాంకేతికంపు
కార్యబృందంబులన్నియుఁ గష్టమనక
నిర్వహించును జాగు సుంతేనిలేక.

మురికి చారలు బొలయు నాబోటి మేను
కెరలుకండూతి శింఘాణ కిల్బిషముల
చే నితాంత దుర్గంధ నిశ్శ్రీకమగుచు
జుమ్మటంచు జోరీగలు గ్రమ్ముచుండె.

దినమొకరక్తబిందువు గతింపఁగఁజొచ్చె, నరాలగుండవె
చ్చనిపొగమంచు గాడుపులుసాగె, బలంబులుసన్నగిల్లె తీ
రనిపరితాపభారము స్థిరత్వముదాల్చె, ప్రశాంతతేజపున్
గుణనిధు లస్తమించెననుకూలత తగ్గుచునాఁడునాటికిన్.

రైతుపట్టంపురాణి పరాక్రమాది
శాసనామ్నాయములకు నిసర్గపూజ
నముల భక్తితాత్పర్య సంతర్పణముల
నాచరించుచునుండె గష్టాంతరమున.

ఊలిన దేహవల్లరుల యుచ్చులలోపల ప్రాణకీరబృం
దాలను, జిక్కపట్టి, ప్రమదంబునబాసటలేకపోయినన్
బాలురతోనొకానొకట బాకముదప్పినగుండెలోనిరుల్
మూలుగువన్యభూములకు బోయెను గేదెలుమేపుకోసమై.

పసులనొకపల్లమందున బండజేసి
బిడ్డలనుముందు గూర్చుండబెట్టుకొనుచు
బుజ్జగించుచు నేమేమొ ముచ్చటించు
పట్టునందున నదిదాటె పసులగుంపు.

కడఁగి చల్లని వల్లంపు గాలివీచె
యబ్బురమ్ముగ చేటంత మబ్బు బట్టి
వాఁకలును చెర్వు లేకమై పాఱునట్లు
గురియఁ జొచ్చెను జడివాన గుబ్బటిలుచు.

అంతఁ దటాలునంబసుల నారసి, లేమిక గుంది, తన్నదీ
ప్రాంతము జూచి,యావలకుఁబారెనటంచు గ్రహించి వెంటవా
రంతట వత్తురం చెటకేఁగి నందఱ జెట్టున గట్టిబెట్టిపైఁ
జింతను దాలెఁదన్నదిని శీఘ్రమె! బిడ్డలు గోల జేయఁగ.

ఖగ సంచయంబు లాకాశ వీథులనుండి
కోటాన గోట్లుగా గూలుచుండె!
వృక్ష వితానముల్ లక్షోపలక్షలు
ఫెళ్లు ఫెళ్లుమటంచు విఱుగుచుండె!
గృహలు గోపురములు చెడిగుబాలున గూలి
ముక్కలు ముక్కలై పోవుచుండె!
వన్యసత్త్వంబులు వరద దెప్పల పైని
యమలోక యాత్రల కరుగు చుండె!
సృష్టి విపరీత భంగిగా విష్టపమున
పరిణమించెను, బ్రహ్మాండ భాండమెల్లఁ
బ్రళయరుద్రుని గోపాగ్నిఁ బగిలినట్లు
కుండపోతగ వర్షంబు కురియఁజొచ్చె.

ఆపెను వానపోతకు దిశాంతరసీమలు కందువాఱి సం
తాపము వెల్లడించెను, ప్రతాపము దప్పెను తమ్మివిందు, దా
దాపుగ హీనమై ప్రకృతి దాగెను, బంధుర కాళరాత్రిలో
వ్యాపన మయ్యెదయ్యముల వారిత విక్రమవహ్నిఁజిమ్ముచుఁ.

దూరమేగిన పశువుల దోలుకొనియు
వచ్చుపాటికి తన్నది వరద లేచి
భీషణ ధ్వానములతోడ బెల్లుబుకుచుఁ
బారుచుండెను గట్టులపైనఁ బొంగి!

దాటశక్యంబుగాదు, నద్దరిన వణకు
చమ్మ యమ్మాయటంచును గలమటించు
కుఱ్ఱలమొగంబు వీక్షించి గుండెవీలి
జ్ఞాపకము దప్పిపడిపోయె మాటపోయె!

ఆకట సోలుచుఁ బుడుతలందరు క్రొంజలి గాడ్పుటీతిచే
గేకలు బెట్టుచు న్నొగిలి క్రియ్యుచు, నట్టిటు తల్లిఁగాంచనై
దూకులు పెట్టు నీవల ప్రతున్న పుటార్తిని గొంతురాయగా
వాకొను తల్లి పోకడల వైఖరిగాంచియు బిడ్డ లేకతన్.

కప్పలు బాములుఁ గుములుగా నిరుప్రక్కల దంతుదీరి పె
న్మ్రుప్పుల బెట్టుచుంగఱువ బోవుచు నట్టిటు మీఁద దూకుచుఁ
నిప్పుల గ్రక్కుచుండె, నిలనేరము, గుండెలు ప్రీలసాగె, మా
కప్పురపాటు దీఱవడిగాఁ జనుదేఱగ దమ్మ తల్లికో.

అని దుఃఖాంతవచో విలాపముల నా హ్వానించిగోజాఱినే
లను దొర్లాడుచు కాకిగోలగను నాలాపించు దల్లాడి వె
చ్చని నిట్టూర్పులు బుచ్చు బాలకుల విస్తార ప్రమాదాల జృం
భణకుం గుండెలు బ్రద్దలై గరగి బ్వ్యాం జొచ్చె మిన్నేటితో.

అయ్యది ప్రచండమైన నట్టడవి నేల
భయదమృగ గర్జలేగాని పలుకుతోడు
మానవ స్నేహమచట సంప్రాప్తిగాదు !
పసిని సుంగుల కెఁయిక పొసఁగ కుండె.

ఆవల బిల్లకాయలటు లార్తినిబ్రుంగు మహావ్యధాభరం
బీవల బుత్రిలబ్ధికొఱకే చి సహింపని మాతృదేవి దు
ర్భావపు దైన్యజాతకము వ్రాసెడికాల కవీంద్రుగంటమం
దేవిధి మారునో యకట! యెవ్వ రెఱుంగుదు రీరహస్యముల్.

అంతట నెవ్విధంబులనొ? యాముడులన్నిటఁదప్పఁదన్నిగ
ల్లంతుగ నేడ్చి తాళనికళంకముదల్లి నిడాయఁ గోరి ర
వ్వంతయు సంశయించక స్రవంతిని దూకియు క్రిందుమీఁదులై
చింత మునుంగుచుం బరము జేరిరి తల్లిని సంస్మరించుచున్.

కన్న పుత్రికు లొక్కట కన్నులెదుట
కాలవాహినీ ఘోర భంగములజిక్కి
కూలిపోవుట తల్లికి గుండెబగిలి
దైవపదసీమయందు జిత్తంబునిలిపె.

గాలిని ధూళినింగలిపి కాయముగా నమరించియుందు నీ
పోలికనిల్పి మానవుని భూమిసృజించుట యబ్బురంబె! గా
నీ! లయ దుఃఖభారముల నిష్కృతియేలకొ దానివెంటనే
కాలివసింప వ్రాసితివి తద్దయు దుర్దశ బొందరక్షకా.

ఏయడవులు బట్టెనో యాత్మనాథుండు
పెక్కువత్సరములు వెడలిపోయె
సదయాంతరంగ వసంతకుమారినా
మురిపెంపు సుతదారి యెఱుఁగరాదు
కన్నులు దెఱచిలోకమ్ముఁగనికుఱ్ఱ
తిమ్మఁడేమయ్యెనో దెలియరాదు
నిలువనీడయు లేదు తలపైన గడుపుపై
కొండంతచీఁకటి నిండుకొనియె
చావునకుదప్పు నిసుగుల సైపలేక
జలసమాధినిగూర్చితే జలరుహాభవ
నాల్గువదనంబు లెనిమిది నయనములను
నిండువిసమున్న వేల్పవు నీవొకడవె?

కలకాలం బెవరేని ధాత్రిని మనంగానేర రీకద్దుక్కో
తలకెక్క నిల్వను, నీదులోకమును సందర్శింతు నస్పృశ్యతా
జ్వాలనంబుండక యున్ననీజగము సర్వస్వంబు నూటాడి వ్ర
క్కలుగా మోదెద! నిన్నునీదు హితులన్ గగ్గోలుగావించెదన్.

బాలచంద్రునిగేలు బాలుండు లేఁడు ప
ద్మనుబోల్వసంతకుమారితీర
అడరిన యొకపూరి గుడిసెఋణముదీఱ
మగడు లేక జగంబె మాటుమణఁగె

తలనీడ దొలఁగె బిడ్డలకునై యునియుంటి,
నండఁబనిపొట్ట నణచి తిప్పుదు
నిఱుపేదరాల సన్నము పున్న మెఱుఁగని
పరమపాతివ్రత్య వ్రతనిరతను
ఆడది యటంచు కూర్మిమైనరుగ లేని
వాడవకట నీవు సృజించు ప్రజలకె మేము
దూరమైయుండ గానీకు దూరమగుట
వింతయే ధాత! మావ్రాత పెద్దరోత.

వారువీరనక సర్వప్రాణి కలుషముల్
గడకు గంగ జనించు కర్మభూమి
ఆకొనియేతెంచు నతిథిశ్రీవిష్ణుగా
నాదరింపఁగల పుణ్యములసీమ
మఱియహింసారూఢి పరమధర్మంబంచు
జగతికిఁజాటు విశాలధరణి
మతసహనంబు దైవతగుణంబని వేయి
నోళులబలుకు వాచాలశీల

భూతదయకెల్లఁ దొల్లిటి పుట్టినిల్లు
పరమపావననామ మీభరతసీమ
జననమొందియు జన్మించు దినమునుండి
యంటు మమ్మెట్టు లంటెనో యంబుజభవ.

అని యారీతి మదిఁ దహించు సుతశోకాయాస సంతప్తయై
వనజాతాసను పైనభారమిడుచుఁ వాపోయి వాపోయి యా
ర్తి నిజాధీశ్వరి రైతురాణి తనజ్ఞప్తిఁ దోపగా పిడ్గులుఁ
దనపైఁ బ్రాలినయట్లుమూర్ఛమునిఁగెఁ ధాత్రీస్థలిఁ బ్రాలుచుఁ.

ఈశ్వరుని పక్షపాతానకిట్లు పొగిలి
తతనదీదేవి గర్భాన దాచిసుతుల
నదిని దాటుచు మూడవనాఁటిరేయి
కొంపఁజేరెను బసువుల గుర్తులేక.

ప్రళయ కాలాబ్దగర్భముఁ జీల్చుకొనిరాలు
పిడుగు మొత్తములఁ రాసిడులమించి
జీవన్మహాగ్ని శైలావతీర్ణోగ్రగం
ధకలోహపృథు శిలాద్రవముమించి
అ ప్రతిహతముగా నచలాగ్రమున నుండి
క్షితికిజారెడు గండశిలలుమించి
కలితశతఘ్నీముఖంబున వెలిదూకు
భీప్రదాయః పిండవితతిమించి
పండ్లు పటపట గొఱుకుచు పశువులేవి
చూపుమనుచు గర్జించి త్రాచు లోకవేయి
వదనమున వ్రేలఁగట్టిన పగిదిమండి
మిట్టిమీన్నై పడుచునిమ్మఁ గొట్టిగృహిణి.

ముప్పూరిపగ్గాన మొగరాన బంధించి
యినుప సంకెలల దృష్టిని రగిల్చి
చిలుప చిలుపనెత్త్రు చిల్లున వర్షింప
ములుగోల మొనలతోఁ బొడిచిబొడిచి
నెమ్మేను చర్మంబు నెఱియలు వాయంగ
నేలనీడ్పించి బంధాలగూల్చి
పలుగురాలుల వేఁడివాదర నురికించి
ప్రేపబెత్తాలతో వ్రేల్చి వ్రేల్చి
నిముసనిముసంబు నకును గణింపరాని
దుర్భరక్లాంత రథ్యాప్రతోళియందు
నెత్తురు లరొంపిఁబడ ద్రోచి మొత్తుకొనఁగ
నీడిపించుట నిమ్మసహింపలేక.

దిక్కుదెసయు లేని దీనురాలగదమ్మ
యేటిపొట్ట సుతులఁ జాటుజేసి
కడుపు గాలియున్న కడుబీదరాలను
కనికరింపుఁ డనుచుఁ గ్రాళ్ళమ్రొక్క.

నేఁటికిమూఁడు నాళ్ళకట! నీరము నన్నము లేకపోవుటన్
గాటికి నన్నురమ్మనుచు గాపరిమొన్న నె జాబువ్రాసె నా
రాటముతోడ మిాశ్రమల ధాకకు దేహముదూదిపింజయై
కాటుకబట్టుచున్నయది కావుముతప్పుల చూడబోకుమీ.

జరిగినతప్పు గాదనను స్వామిని కాలము పోతరించియు
క్కరణినితాంత విప్లవము గౌఁగిటిలో దురపిల్లఁజేసె యె
వ్వారువిధి కృత్య భారములవార్ధితరింప గలారలివ్వసుం
ధర దయతోఁ బ్రమాదముల దాటుచు దప్పుల సైపుమమ్మరో.

కలవృత్తాంతము దైవ్య భావమునవక్కాణించి పాదాంబుజం
బులపైవ్రాలి నమస్కరించి దుగదంబుగ గుర్గికన్నీటివాఁ
కలదోఁగాడుచు విన్నవించినను దుష్కాపట్యభావాన శి
క్షలపాల్జేసెను ద్వేషకాద్రిముల వాచాకీలి వర్షించుచుఁగ.

జాలియెఱుఁగని హృదయముల్ శైలగుహాలు!
కరుణయెఱుఁగని చిత్తమింగలపుఁగ్రోవి!
మగువలైనను, మగలైన-మాన్యులైన
దయగలుఁగువారె ఓ! దైవతములుధాత్రి

సమాప్తము.

చతుర్థాశ్వాసము

మునివరు హితోపదేశం
బునువిని' యుద్రేకభరితభూమార్భటితో
వినుత వసంతకుమారిక
తనకులరక్షకుగడంగె దద్దయుదీక్షన్

కష్టములకోర్చి చెమ్మటగార్చి యోర్చి
విసిగివేసారి దేశాలవెంటఁదిరిగి
స్వీయకులజుల రక్షింపఁజెలఁగి యలసి
సభలఁజేయించి రేఁగితత్సభలయందు

శరముప్రశాంతమానస వికాస పరాక్రమశౌర్య కీర్తుల
న్గురియుచు, స్వీయమూర్ఖజనగుప్తనిగూఢదురంతవిప్లవాం
తరములవెల్లడించుచు వినాశనకారణ మూలమాత్రము
న్గరపదొడంగె రేగిన ఘనాఘనగర్జనుబోలువాక్కులన్

నాలుగుజాతులేగలవనాదిని వేదచతుష్టయంబునుం
బాలనసేయ, స్వార్థులగు పండితబృందము రేగి వేద భా
గాలసహస్రఖండములు గాఁబరివర్తనజేసి నేఁటికిం
దేలిచినారు పంచములనేయొక జాతిని దుష్కృతంబుగన్

పంచమజాతిహీనమని భాష్యమువ్రాయఁగ జిత్తగించియుం
కించినయాకవీంద్రుని నికృష్టపుగంటములోపలన్ చలా
యించినభావనా విషసహేతుక కీలలవైపరీత్యమే
ముంచెనుమాలమాదిగలఁ బూర్ణముగాదరిలేనిలోయలన్

ఆవులరంగులెన్ని గతులైపెనుపొందినపాలయందు భే
దావసరంబుగల్గ! దటులైనరులెన్ని తెగల్ రవాంచినన్
భావము తత్వమున్ సుగుణవారము లొక్కటిగావె? కొందరీ
భావము మాటుజేసి మనపై పిడుగుల్ గురియింతు రక్కటా.

లేనిపోనట్టి పాకులనూనిప్రూని
నాలగవ జాతినుండి యన్యాయరీతి
నాడు మనలను విడదీసినారుసామ
రస్యభావబంధాలఁ బరాకుజేసి.

దారలై తాముసమస్త సౌఖ్యములసంతోషింప నూహించి దు
ర్భర దాస్య ప్రతిబంధ సంతతుల సంభావించి శీర్షాన మో
పిరి యేదోయొక యంటుదోసపు మహావృక్షంబు నుర్వీస్థలిన్
వరలన్ జేసి, పురంబులోపల వసింపంజెల్ల దంచాడుచున్

కానిమరేమి కారణముగానగరాదుఁ కుబుద్ధులెందఱో
ప్రానికమైఁ బురాకృతము బొందకతప్ప దటంచు బల్కుదీ
క్షా నియమాగ్నిలోఁ దనువుగాల్చుచు నుండిరి దైవదృష్టిలో
మానవు లందరొక్కటియె? మర్మమెఱింగిన లేవు భేదముల్.

నెత్తిన శోచనీయమగు నిష్ఠురదుష్కృత పర్వతాలమో
పెత్తిర కారణంబులగు యీర్ష్యయు నీసను శృంఖలాలచే
యొత్తిడిజేసి, తక్కినవి యున్నతజాతు ల టన్న పెంపుతో
బెత్తనమందుచున్న యవి పేర్మిడి నిక్కువునమ్మె పెంపునన్,

కాలము దూలిపోయినది గాని, శరణ్యము నేటికైన రాఁ
జాలక యుండె, యింక గనజాలము బత్తిన గడ్డపీడిపో
జాలక యున్నకారణ ప్రశక్తులై మామకజాతకంబులన్
గాలిచి పిప్పిజేయుటకు గన్నులవిప్పె భయంకరార్భటిన్.

పిరికితనంబు, మందమతి, పేదతనంబు రజస్తమోగుణ
స్ఫురణదురాగ్రహంబనృతసూక్త్యపనిందలు, క్రూరకృత్యముల్
పరిచయమైన దుఃస్థితుల భారముచే వెలివాడలందు దు
ర్భరవిషతప్తగాథలకు బందులమై మనుచుంటి మాత్రితో.

ఇంతకు సామరస్యమన నెట్టిదో? యెట్లు గ్రహించి దానితో
సంతసమందగాదగు ప్రసన్నత భాగ్యమదెట్టిదో యనే
చింతయె మామకప్రజల జేరక వేసటఁ గూర్చు లోటుపా
టెంతయు ముందుదీర్చుకొను టేపరమావధి నిక్కువంబుగన్.

జ్ఞానవివేక మైక్యగుణ చంద్రికలందునఁ సంచరింపఁగా
బూనినవిద్య నేర్వవలె ముందుగ లోగడ నీచకార్య సం
ధానము మానివేయవలె, ధర్మపథంబులపూల పందిటన్
బ్రాణము గుప్పబోయవలె, భాగ్యము గూరును శాశ్వతంబుగన్.

తరములు కొన్ని మారినవి దార్కొని మౌర్ఖ్యము దాండవింపఁగా
మఱిగి మఱింక మానుటది మాతరమాయని పిచ్చిపిచ్చియు
త్తరములొసఁగఁగాఁ దగదు ధారుణిమర్త్యులు దీర్పలేని దు
ర్భరమగు కార్యముల్ గలవె? రాపిడిపై శ్రమఁ జక్కఁజేసినన్.

కల్లు సారాయి గంజాయి కైపు వలన
యుడుకు నెత్తురు తేజంబు లడగి సమసి
సోమరి తనంబు నరముల గ్రమ్ముచుండు!
కంపమూలంబునై, శేమి గౌఁగిలింప.

బానిస వృత్తిలంపటుల బంజర మందు ననాదినుండి యెం
తే నియమంబుతోఁ జెమట నెత్తురు జల్లులజింది జింది ని
ద్రాణిశనుంటి మింకఁ బరతంత్రపు వృత్తులనేఁటి కైననున్
మాని స్వతంత్ర జీవన సమస్యకు దారులు ద్రొక్కఁగావలెన్.

పంచమజాతి నీచమని బాసట లేమిన దూఱివేఱు జే
యించిరి యేయుగంబుననొ? యిప్పటికేనియు దారిజూపశం
కించుచు విస్ఫురించు ధనకీర్తులు మామకరక్తముల్ చలా
యించి జనించి పెంపగునవేగద! సౌఖ్యము జౌకులెత్తగన్.

ఎంతశ్రమించి చెమ్మట జయించిన భారత భూమి భాగ్యవి
శ్రాంతి విభావసుండు మనచాకిరి మోముల బుట్టికీర్తి వృ
త్తాంతకథా విధానముల వ్యాపనజేసిన యగ్రజాతి ర
వ్వంతయు జాలిజూపదను భావపరంపర తాండవించెడిన్.

కారణ మేమటంచు నడుగఁ దగధర్మమె! తద్రహస్య వి
స్తారము వెల్లడించెద, విచారము? శాంతి దయామయాత్మసం
భారపుదివ్య దృష్టి మనపైఁగురియించిన, వారి కార్యముల్
దీరవటన్న నొక్క మిష దేల్చిరి మెట్టికి మూఁగపట్టుతో.

జీవహింసలు బచరింపఁజెల్లదనుచు
బుద్ధదేవుండు శాసించెఁ బూర్వమందు
నవి విదేశాలయందుఁ బ్రఖ్యాతిఁజెందె
గాని మన దేశమున గుర్తుగాన బడదు.

క్షామ డామర పీడలు జగమునిండి
క్షుత్పిపాసాగ్ని జృంభించి చుట్టుకొనిన
గాని శవమాంస భక్షణ కాదు చేయు
ఘనత నశియించి మిగుల రోగములఁ గూర్చె.

ఉదికినవస్త్రముల్ దొడమహోన్నతిఁ గూర్చును, నిత్యతానముల్
విదితబలంపు జ్ఞానములవృద్ధికి తావళమై జెలంగుచుఁ
సదమలకీర్తి లోకమున స్థాయియొనర్చును, చల్దితిండి చె
ల్లదు, గృహపరిశుద్ధ్యము విలాసము గూర్చు ననేకరీతులఁ.

సదమలారోగ్య భాగ్యంబు చాలకున్న
వానిదరిఁజేర రెవ్వరు, గానిముందె
నీచులము మన; మారోగ్యనిర్ణయంబు
నైన గణియింప కున్న సౌఖ్యంబులేదు.

కలరా స్ఫోటక మాదిగాఁగలుఁగు రోగశ్రేణి పుట్టొందుచు
న్నలుకుం బూవుల తేరుపైబయనమై గ్రొంగ్రొత్త తేజంబుతో
దళమాపయ్యెద కుంకుమాగరులు సంధానించి యేతెంచు దుః
ఖల విత్రాదులచే వధింప మనదుర్గంధంపు గేహాలకున్.

కుక్కలు దేళ్లు కొక్కలును గూబలు నల్లులు చీరపోతులున్
బక్కన నవ్వుచుం దనరు బ్రాయపు బాముల తేరిస్వారిపై
యెక్కసలాడు చుండుమన యిండుల దుఃస్థితి వైపరీత్యముల్
రక్కసికొంప లేగద? పరాజయసిద్ధికి తావళంబులై.

మలినపు గాడ్పు బిడ్డల చమత్కృతి నాట్యవిశేష నృత్య గీ
తులు, బలితంపు మాక్షిక వధూవరసంగర రామణీయ కం
బులగతి భేదముల్ కుములుముంగిటి లేవడి కంటిసీటి ధా
రలుశుభ చిహ్నముల్ మనకు రాయిడిగూరిచి పెంపుజేయగన్.

ప్రథమమున మనోవాక్కాయ పారిశుద్ధ్య
తయును ముఖ్యంబు శుభ్రతదైవతాగు
ణంబని వచింతు। రదిలేని నరులు నరులె?
స్వల్పయత్నంబుచే దానిఁ బడయఁగలము.

స్థిరదీక్షారతి నూని యత్నము నొనర్పన్ సాధ్యముల్ గాని దు
ర్భరకార్యంబులు గల్గ! వందఱ మవార్యవ్యూహమై చిత్తముల్
మఱిగున్ జేయక సాహసింపవలె నామాటల్ వృథాగావు! మీ
స్థిరయత్నంబున గార్యవున్ విజయముల్ దీపించు నిక్కమ్ముగన్.

ఎవరోవచ్చి సమస్తముఁ సలుపరంచే లా కృశింపఁ మహో
త్సవమంచీ యవకాశముఁ గాని ప్రయత్నంబుఁ బొనర్పుండునే
డువిశేషమ్ముగ గూడఁ బోనివని కూడుఁ జేపు! భాస్వంతముఁ
దివముంబో లెవిపత్తులుఁ దొలగుదై వేచ్ఛల్ వృథా మోఘముల్

అకట రాజకీయముగ నాధ్యాత్మికముగ
సాంఘికంబుగ ప్రబల సాంస్కారికముగ
ననుభవించు నమానుషమైనకష్ట
పాటుదలపోయ గుండెలు బ్రద్దలగును.

మనవిషాద ప్రమాద గాథను సమగ్ర
పటిమతో నిరూపించి నిష్పక్షపాత
ముగను వసుధపై వెదఁజల్లఁ బూనుకొన్న
కవి యొకండైన లేఁడెట్టి కర్మమొక్కొ?

సరగ సామాన్యమనుజుల సంక్రమించి
గవియు సహజంపు హక్కులుగాని, వృద్ధి
బొందుటకు వీళ్లుగాని యానందమని
గాని, సాహాయ్య సంపత్తి గాని, గలుఁగు.

నన్ను మేటి యాశాజ్యోతి యార్పివేయ
బడియెఁగడకు నాశాలేశభావి ఫలము
లందుకొనఁబోము నరకాన గుందువ్రాత
మనకుదప్పదు భువి విమర్శనము సేయ

మానవసమాజ భూరిసంపత్తులందు
సంఘములపరిణామస్థితి సామరస్య
భావములవృద్ధి బొందించు భాగ్యగరిమ
భారతీయులచేతిలో, బాదుకొనియె

నేఁడువృద్ధిలోనుండి గణింపబడుచు
తనరుస్వాతంత్ర్య సారస్వతంబుచేత
కలుగుభారత దేశంబు క్రొత్తమాన
యందుబోయి మహానైతికాదిశక్తు
ల ననుకూల పఱ్చుకొనుట లాభకరము

మన నసీబులోగీతలు మంచివైయొ
కంటభావ్యభివృద్ధి పరిణామశక్తు
లంకురించిన, నవిసాంత మగులువఱకు
నిదురబోరు కులీనుల నీచమతులు.

వారసత్వంపు వాక్కులీ భరతఖండ
మం దనాది కాలము నుండి జెంది యుండి
భయద భూతాలగా నైనఁ బరిగణింపఁ
బడక యుండుట కడుపులో బాకుపోటు.

కత్తిచేనైన వ్రణము వేగముగ మాను
నటుల వాగ్రూప కవ్రణంబణఁగ దెపుడు
గా యొక వేళ మానును గాని దాని
మచ్చమాత్ర మెప్పటికైన మాయబోదు.

పాయక భేక సర్ప శవవాయస మాంసము మెక్కువారలన్
ధ్యేయము లటంచు చేర్చుకొని ధీరతగా నొక బావి నీటితో
పాయిని జెందుచుండ మన కక్కడ స్థానము లేక యుంటకే
దో యొక కారణంబెగద ? దుఃఖదవానల మోకరింపగన్.

శ్రద్ధగా విద్య నార్జించి సామరస్య
భావ రజ్జువులందు సంబంధ మహిమఁ
దేజరిలఁ జేసి, భారత దేశనాయ
కాళితో డీకొనవలె సత్యాగ్రహమున.

అప్పటి కైన దేశమున యందు స్వతంత్రత తాండవించి పెన్
ముప్పుల కుప్పగాలిపటముల్ దలక్రిందుగ మారునేమొ? మీ
రిప్పటి నుండియైన విజయేచ్ఛకు స్థానమొసంగ ధైర్యపున్
నిప్పుల బాణముల్ గురియ నెట్టన త్యాగము నభ్యసింపుడీ?

దోసిళ్లు లొగ్గి దండమని దుఃఖ ముఖంబున బ్రార్థనంబులన్
జేసిన, బందుచా కిరులసే దరిదప్పదు, అంటు దోసమే
వీసముగాని తప్పదు, నవీనయుగాన స్వతంత్ర భాగ్యపున్
వాసి వరింపగా వెఱచు ! వ్యర్థమె జీవిత శేషమిమ్మెయిన్.

లెందు జయధ్వజాల నడపింపుడు, దుర్భర బాహువిక్రమో
ద్దండ భయంకర ప్రళయ తామస భేరుల నిక్వణించి భూ
మండల మందు మీదురభి మానపుదాస్య విశృంఖలాంబులన్
తుండెలు జేయ, బట్టుదలతో సమరాన కపక్రమింపుడీ

అనుచు వసంత కుమారిక
ఘనత రవాక్కుల ప్రసంగ గంభీరతతో
వెనుకంజ లేకనూరూ
రును దిరుగదొడఁగెఁ నితాంతరోషస్ఫూర్తిన్

జనకుండాప్తుఁడు శంభు నామకుఁడు విస్తార ప్రభాటోప కీ
ర్తిని దిగ్దేశములందు నిల్పుకొని శాంతిన్ జెందె స్వర్గాన, నా
తని సత్సేవలు దెల్పగా గులజు లంతన్ గుంది చంద్రోపలం
బున జెక్కించిరి శాసనంబొకటి సొంపున్ జ్ఞాపకార్థంబుగన్.

"సాక్షాత్తు పరమాత్మ సాక్షిగా సమదృష్టి
భావాల దిక్కుల బంపినాఁడు
అవమాన దుఖంబులను మాత్ర మంచును
హృదయ సీమను చలా యుంచినాడు
ప్రాణంబులను దీయ బొల్బడ నెంతేని
వినయ భాగ్యము సమర్పించినాఁడు
దొరలు గష్టాలకు దోహదం బొసఁగుచు
సిసలైన త్యాగంబు జిమ్మినాఁడు
పేద జనముల కన్నీటి వేదనమున
కుమిలి కూలారి తప్తమై కులము కొఱకు
ప్రాణ దానంబు జేసిన భవ్యమూర్తి
పంచముడు 'శంభు' డను పేర బరగు వాఁడు.

పలువిధంబుల కష్టాలబడుచుకడకు
తాను గమియించు పథమునగానబడిన
దోసములనీటు మాపగాదారకొని నమ
హాత్మ్మజీవితచరితమే యవనినిలుచు.

అనివార్యియించిన గురుపద్యముల నేత్రానందమై పుత్రియుగ
గని, పారాయణదీక్షలో నుబికి కంగారైన చిత్తంబువె
చ్చనికన్నీరుల వర్షపాతములచే, చైతన్య దిగ్భ్రాంతిఁజెం
దెను,మూర్ఛిల్లెను తండ్రిగాఁదలఁచె సందేహంబువోనాడుచుగ.

ఏలోకాన మరెన్ని జన్మలకు తండ్రీ? భారతక్షోణిలో
నీలావణ్య విశేషశౌర్యపటిమా నిస్తంద్ర తేజంబు నే
నాలోకించియనంత సౌఖ్యముల యుయ్యాళ్లందు గ్రీడింపఁగా
కాలంబెప్పుడు నాకుగల్గునో మనఃకంజంబు విప్పారగ

భౌతిక దేహరక్తముల బంధము నేఁటిక వెన్నిపాయలై
భూతలమందు వ్యాప్తిమయి బ్రుంగెనో? రేణువులై నభంబులో
వాతకినోరక ప్రికరబాంధవ వజ్రనిశాంతసీమలో
భూతములై విషాదమున మొగ్గితపించుచునుండెనోగదా!

పాపముపుణ్యమేమనక పట్టినతట్టుకు నాసబట్టె సం
తాప భయాగ్నిలోవిడచి తప్పులుగాఁ బొనరించు మృత్యుదు
ర్వ్యాపభరంబుదప్పు కొనజాలరు ధీరులుతత్త్వవేత్తలా
భూపులు,దరిద్రహాస్యములమూలమెఱుంగుట సాధ్యమేయగుగ.

హృదయమే లేని భరతమహీతలమున
తనవులెత్తుట మొదలిటితప్పిదంబు!
పిదప కుమతులు సమకూర్చు బెట్టిదముల
తలచివనరుట రెండవతప్పిదంబు.

ఒకనిబ్రతుకున కింకొకండోర్వ లేని
కడుపుమంటలకార్చిచ్చు గడలుకొనఁగ
భుగభుగధ్వానములతోడ భువనగోళ
మట్టెప్రేలుచునుండె భయంకరముగ.

వలదింకన్ బడికోట్లజన్మములకీపాపిష్ఠమహాభారత
స్థలిఁబుట్టొందక! నీసమాధి నలుపార్శ్వంబుల్ వెలుంగొందఁగా
గలచేవంగనునట్టుతో గటికనై కన్నీటిముత్తెంపు జ
ల్లులునీపైగురియుంపనుందు జనకాలోకైక విఖ్యాతిగన్.

అకటా! పేదలయస్థిపంజరపు సౌధాగ్రిలసౌఖ్యాన మా
మక రక్తాన్నము లారగించుచును, సమ్యగ్గర్వసంఛన్నతన్
సకలప్రజ్ఞల వీరకాంతలకుశశ్వత్కీర్తిధామాలవా
రకనర్పించు మదాంధ్రభూభువన ప్రారబ్ధంబు లాశ్చర్యమా.

అనుచుచింతించి విలపించు నవసరమున
తల్లిచెరసాల సీమకుతరలుచుండె
రాజభటుల పటాటోపభాజనమున
ముక్కుచును మూల్గుచును స్రుక్కివ్రక్కలగుచు.

పితృసమాధిఁబూజించి సేవించియశ్రు
జలములనురాల్చి యట్టిటుచనఁగఁ గాళ్లు
రానియావసంతకుమారి బ్రిబలదుఃఖ
వార్ధిమగ్నమైయెట్టులో బరగెకడకు.

తనసదుద్దేశ్యమును మార్చుకొనఁగలేక
శ్రిమలరాపిడి పాటించి జంకుపడక
యబ్బురంబుగ సేవజేయుంగఁదొడఁగె
బ్రాణములపైని గలయాస మానివేసి

దుర్మదాంధులు గొందఱు తుళ్లిమూఁగి
లేనిపోనినేరాలఁగల్పితముజేసి
మాతకడకు వసంతకుమారిఁగూడ
వెడలఁగొట్టిరి చెరసాల వెతలఁగుంద.

కాలగతి భేదముననాఁడు కాననమునఁ
బాసిపోయిన తిమ్మడు వాసిమెరసి
హేమచంద్ర పురాధి మహేంద్రు సంస్థ
న్యాయమునుదీర్చు నధికారి యై జెలంగె!

కొలువునను సింహపీఠి పై మొలకనవ్వు
గలిఁగి కూర్చున్న న్యాయాధికారి చరణ
సన్నిధికిని తేఁబడిరి విచారణార్థ
మక్కయును దల్లి యొక సమయంబునందు.

న్యాయ శాసనపద్ధతు లరసియరసి
తీర్పుఁ జేయంగఁ దొడఁగెను, దీనులగుచు
నుత్తరంబిడు వారల చిత్తవృత్తి
భావ వైపరీత్యంబును బరికరించి.

ఇదిమాయక్క, మదంబయిద్ది యని యెంతేపూర్వ పుంబోలికన్
మదికిం దట్టెను, రాజశాసనపు ధర్మశ్రేణిఁ బాటింపఁగా
విదితంబెంతయు గాదలంచి మదిలో వేసారి వేసారి గుం
డెదడన్ దల్లడమందగా మొదలు బెట్టెఁ వేఁడి నిట్టూర్పుతో.

పొరలి వచ్చెడి దుఃఖంపుఁదెరలనాప
తరము గాకుండె వారి ప్రత్యక్షమందు
నేడ్వఁగా లేక చాటున కేగి యేడ్చి
మఱలి వచ్చును తత్సభా మధ్యమునకు.

మరల దీర్పునకొగ్గును; బొరలివచ్చు
దుఃఖమును నాపలేక దుందుడుకు జెందు
గాద్గదికము నఁబ్రశ్నించు, గలముబూని
వ్రాయఁగా లేఁడు వారల పలుకు తెఱఁగు.

విసివి డోలాయమాన మానసము తోడ
నేరము విచారణ మొనర్ప నేరననుచు
నేలఁదలవంచు, వగచి కన్నీరునించు
కలఁతఁజెంచు మఱెంత వ్యాకులతఁగాంచు!

హృదయమునందుఁ బొంగి ప్రవహించెడి శోకరసంబులేరులై
సదమల తత్సభాభవన సభ్యుల చిత్తము తేల్చె? జాలినై
గదసి సహింపలేని తమకంబు వెలారిచి తల్లి అక్కయుం
బదములపైన మోకరిలి బావురటంచని యేడ్వ జొచ్చినన్

అంతటఁ దల్లి యక్కయు భయాతురలై మరుమాట లేక ను
శ్చింతను గ్రాగుచున్ గుఱుతు జిక్కక "యెవ్వఁడువీడటంచునున్"
స్వాంతమునందు తర్కము విచారము జంటగ సందడించి గ
ల్లంతులు వెట్ట సాగిరి కలంతలు పైకొని దాడుడియగన్.

ఆత డెరింగినంత వఱకత్తఱి నంతయుఁ బూర్వగాథ దుః
ఖాక్రాంతచిత్తమూని వినయాన వచించుచు నుండ దేవతా
మాతయు నక్కయున్ వినిగ్రహంబున తిమ్మనిఁ గుర్తుపట్టి యు
త్త్యాతత ప్రేమఁ దోఁగలిసిరందరు పోయినవాడు వచ్చెగన్.

ఒకకొంత భారతావని
ప్రకటిత దుర్గతిఁ దలంచి పదవిని విడె, వా
రక వారందరు కులసే
వకు బయనింపఁగ దొడగిరి భాసురమతులై.

సర్వము సంపూర్ణము.

స వ ర ణ

పుట		పంక్తి	
18	హ్పృదయము	14	హృదయము
26	చేధించు	14	ఛేదించు
28	దీకొల్పి	7	ధీకొల్పి
28	కెదురు	16	కుదురు
29	దానికీ	4	దానికే
29	తల్లి	5	తల్లి
39	గండు	3	గడు
30	ఖడంబు	3	ఖండంబు
31	పశ్చిమవు	3	పశ్చిమపు
39	ఏనియన్	6	ఏనినున్
39	పృపీ	7	పృథివి
43	గా	7	గాన్
50	ఇగురెత్తి	11	ఇగురొత్తి
51	వివరింప	7	విరచింప
54	చేతిలో	2	చేతితో
56	నేకలు	7	నేదనులు
59	లేమిక	1	లేము
60	కవ్పుర	16	కప్పుర
63	మెయింటి	1	మునియింటి
63	ప్రజలకె మేము	6	ప్రజలక్షేము
66	దైవ్య	5	దైన్య
68	రవాంచినన్	6	రహించినన్
75	సహవింపు	17	సహలింపు
78	గురియుంప	12	గురియింప
80	పోలికన్	5	పోలికల్